తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 11 జనవరి 2025 | పేజీలు-21

## జాతీయ రహదారిపై ఆర్టీఏ తనిఖీలు
## అడ్డదారులు క్రషర్ల దందాలు...



## ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ

# 6432 ప్రత్యేక బస్సులు



సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం 6432 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు నేటి నుంచి నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి మేజర్ బస్ స్టేషన్ వద్ద ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

2

- ప్రయాణికులకు అవసరమైన బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధం
- అదనపు చార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్
- ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు
- ప్రయాణికులకు ఏ సమస్య వచ్చిన అధికారులకు పిర్యాదు చేయవచ్చు
- ప్రయాణికుల భద్రత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత
- ప్రయాణికులు జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేరుకోవాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖపొన్నం ప్రభాకర్

## చలి తీవ్రం.. ఆరోగ్యం పదిలం

### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన

### తిగుల్ పిహెచ్ సి వైద్యులు రాజశేఖర్



**జగదేవపూర్ జనవరి10(ప్రజాజ్యోతి)**

మారుతున్న వాతావరణానికి తోడు చలిపులి వణికిస్తుంది. తెల్లవారుజామున జనం బయటకు రావాలంటే జంకుతున్నారు. పక్షం రోజులుగా చలి తీవ్రత పెరుగుతూ వస్తుంది. దీర్ఘకాలిక రోగులకు ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జలుబు, గొంతు నొప్పి, దగ్గు, ఫ్లూ జ్వరం, ఆయాసం కేసులు పెరుగుతున్నాయి. ఆస్తమా, సీఓపీడి, అలర్జీ, న్యూమోనియా - మిగతా2లో

## ఆగని అక్రమ మట్టి రవాణా..

# రోజుకు వందల కొద్ది ట్రిప్పులు

మండలంలో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోతుంది.పది రోజులుగా అక్రమంగా చెరువులను తోడేళ్ల తొవ్వుతూ మట్టి వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు.తుర్కల ఖానాపూర్ గ్రామ చెరువులో నుండి అక్రమార్కులు ఇష్టానుసారంగా రోజుల తరబడి టిప్పర్ల సహాయంతో వందలకొద్ది ట్రిప్పుల మట్టి తందా తమలైన శైలిలో సాగిస్తున్నారు.అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. దీంతో మండలంలో పలు ఆరోపణలు బలంగానే విన బడుతున్నాయి.



# చలి తీవ్రం..ఆరోగ్యం పదిలం

-మొదటిపేజీ తరువాయి

తదితర శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు మరింత ఇబ్బంది పడుతున్నారు. రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిపై వైరస్ త్వరగా ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు.

**వాతావరణ మార్పులతో సమస్యలు**

శీతల వాతావరణంలో అలర్జీ ఎక్కువగా ఉన్న వారు బ్రాంకైటిస్ బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో వైరస్ శక్తి మంతమవుతుందని వైద్యులు చెబుతున్నారు. దగ్గు, ఆయాసం , శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఐదు నుండి ఆరు రోజుల్లో తగ్గే జబ్బు అలర్జీ ప్రస్తుతం రెండు వారాలు రోజులు ఉంటుందని , పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**పొడిబారుతున్న చర్మం**

చల్లటి గాలులకు చర్మం పొడిబారుతుంది. పెదవులు పగిలి ముఖం కాంతి హీనంగా మారుతుంది. అరికాళ్ల పగిలి ఇబ్బంది పడుతున్నారు. శరీరంలో తేమశాతం తగ్గిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

**నిర్లక్ష్యం వహిస్తే**

ఆస్తమా, నిమోనియా, సిఒపిడి , గుండెవ్యాధులతో బాధపడేవారికి చలికాలం కష్టకాలమని వైద్యులు పేర్కొంటున్నారు. చల్లని ప్రదేశంలో తిరిగిన, చల్లటి అహారం తీసుకున్న , ఏసీ గదుల్లో ఉన్నా ఆస్తమా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఇన్ ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంది. వైద్యం ఆలస్యమైతే క్రమేణా ఊపిరితిత్తులోకి నీరు చేరుతుంది. దీంతో ఊపిరితిత్తుల్లోని పొరలు ఉబ్బి పొయి శ్వాస కష్టంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

పొగమంచు బారిన పడకుండా ఉండటానికి ఉదయం మాస్కులు



ధరించాలి. మధుమేహం గుండెజబ్బు ఉన్నవారు జాగ్రత్తలు తప్పనిసరి. శరీరం పొడిబారకుండా తడిగా ఉండేలా చూసుకోవాలి. దగ్గు, జలుబు, జ్వరం ఉంటే ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు వైరస్ ను నియంత్రించే వ్యాక్సిన్ ను వేయించుకోవాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. బాగా వేడిగా ఉన్న నీటిని వాడరాదు. వాహనాలు నడిపే వారు చేతులకు గ్లౌజ్ లు వేసుకోవాలి. పొగతాగేవారికి దగ్గరగా వెళ్లకుండా ఉండాలి. ఏసి గదులో, చల్లటి గాలి తగలకుండా చూసుకోవాలి. జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యలుంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

**కాచిన నీటిని తాగాలి..రాజశేఖర్, వైద్యుడు, తిగుల్**

శ్వాసకోశ, ఈఎన్ టీ సమస్యలు ఉన్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీటిని కాచి చల్లార్చి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కప్పి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు ఫ్రీజ్ నీరు తాగవద్దు. వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. చిన్న, పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

## ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ 6432 ప్రత్యేక బస్సులు

**హుస్నాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి)**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం 6432 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు నేటి నుంచి నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి మేజర్ బస్ స్టేషన్ వద్ద ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బస్సులలో అదనంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తూ ఎక్కడ ఇబ్బందులు కలిగించవద్దని అధికారులను ఆదేశించారు. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి పండగ పూట ప్రయాణికులను అదనపు చార్జీల పేరుతో దోపిడికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలనే వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అదనంగా వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రయాణికులకు సూచించారు. అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలని అదనపు చార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే బస్సులు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమనికే ప్రాధాన్యత కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్య స్థానాలకు వెళ్లాలని సూచించారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం.

వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.

రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.



**భద్రాద్రి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు. గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ ఆది వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొత్త కుర్మ దంపతులు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 10( ప్రజా జ్యోతి)**



పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ దంపతులు తుర్కయంజాల్ లోని శ్రీ ఆది వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్**



**జహీరాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఎ సాయి చరణ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ, జాపార్, కిషన్ రాథొడ్, మల్లరేడ్డి, రైకోడ్ నర్సింహులు, శంకర్ పటేల్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎ సాయి చరణ్ మాట్లాడుతూ రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారులను ఆశ్రయించి మొసపోవద్దని ప్రభుత్వ మద్దతుధర కు మార్కెట్ లో కోనుగోలు చెస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్వర్ పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, వీర్ శేట్టి, అశోక్, ఎడిఎ బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు, ఖాజా మీయ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షులుగా మల్లేష్



**జహీరాబాద్,జనవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ న్యాల్కల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులుగా గంగ్వార్ గ్రామా నికి చెందిన మల్లేష్ ని ఎన్ను కున్నట్లు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అప్పగించిన భాద్యత ను పార్టీ నియమ నిబంధనలకు లోబడి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# పత్రికలు ప్రజలకు వారధిగా నిలవాలి

**- జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు**

**నాగర్ కర్నూల్ జనవరి 10( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజా జ్యోతి దినపత్రిక 2025 క్యాలెండర్ ను శుక్రవారం మండల కేంద్రంలో హెూలే షాలెం చర్చి ఆవరణలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు సమాజానికి తెలియజేయడం అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక ఎడిషన్లు, బ్రేకింగ్ న్యూస్ ల ద్వారా వార్తలు పంపుతూ ప్రజలకు,అధికారులకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని కొనియాడారు. పత్రికలు ప్రజలకు ఉపయోగకరమైన వార్తలు అందించే విధంగా ఉండాలని వారు అన్నారు. ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికా రంగంలో ముందుంటూ ,ఎప్పటి వార్తలను వెనువెంటనే అందించడంలో ప్రజా జ్యోతి పత్రిక ముందుంటుందని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ జర్నలిస్ట్ సయ్యద్ షఫీ యుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తదితరులు ఉన్నారు

# వైభవంగా శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

**- ఉత్తర ద్వారంలో శ్రీమహావిష్ణుమూర్తి భక్తులకు దర్శనం**

**- వైకుంఠ ఏకాదశి శోభను సంతరించుకున్న మక్తల్ పట్టణం**

**మక్తల్ నియోజకవర్గ జనవరి 10 (ప్రజా జ్యోతి):**



శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ జనార్ధన స్వామి వారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ మహా విష్ణుమూర్తి అవతారంలో ఉత్తరం ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ ఎంతో విశిష్టత కలిగిన అతి పురాతనమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీ మహావిష్ణువును దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామునుంచే పెద్ద ఎత్తున పోటెత్తారు. దీంతో మక్తల్ పట్టణంలో అత్యంత వైభవంగా వైకుంఠ ఏకాదశి శోభ సంతరించుకుంది. ఇవాళ విష్ణువును దర్శించు కుంటే వైకుంఠ ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తరం వైపున ఉన్న ద్వారంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే అత్యంత సుందరమైన శంకు చక్రాలు గదా ధరించిన శ్రీ మహా విష్ణుమూర్తికి ఆలయ అర్చకులు కౌశిక్, సిద్దయ్య తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేసి మహా మంగళారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం 6 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాన్ని కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎంతో పవిత్రమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీ విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తడంతో చక్కటి వాతావరణం నెలకొంది. శ్రీమహావిష్ణువుకు మార్గశిర మాసం ప్రీతికరం. సూర్యుడు ఉత్తరాయాణానికి మారే ముందు వచ్చేది ధనుర్మాస శుద్ధ ఏకాదశి.. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనానికి ముక్కోటి దేవతలు వైకుంఠానికి రానున్నందున ఈ ఏకాదశికి 'ముక్కోటి ఏకాదశి' అని పేరు. ఇవాళ మహా విష్ణువును అర్చిస్తే మూడుకోట్ల ఏకాదశుల పుణ్యమని ప్రతీతి. ముక్కోటి ఏకాదశి రోజు వైకుంఠ ద్వారాలు తెరుచుకొని ఉంటాయని భక్తుల విశ్వాసం, మక్తల్ పట్టణంలో ఇంతటి పవిత్రమైన ఆలయం కలదని స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు ఆశ్చర్యపోయారు. 500 ఏళ్ల కు పైగా కాకతీయల కాలం నాటి ఈ ఆలయం శిథిలావస్థకు చేరడంతో గత ఐదు సంవత్సరాల నుండి ఆ ప్రాంత వాసులు కొందరి సహాయంతో ఆలయాన్ని పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయడంతో ఈరోజు ఎంతో విశిష్టతగల శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర దారం కలదని అందులో గదా శంకు చక్రాలు ధరించిన శ్రీమహావిష్ణుమూర్తి స్వామి వారు కొలువై ఉన్నారని తెలియడంతో భక్తులు భక్తి పరవశంతో పులకించి పోయారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా తమ వంతు సహాయంగా ఆలయ అభివృద్ధికి కృషి చేసేందుకు తమ వంతు సహాయం చేసేందుకు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# 20 నుంచి రిలే నిరాహార దీక్షలు

**కొండపాక, జనవరి10 ప్రజాజ్యోతి :**



కార్మికుల సమస్యలపై టీవీఏజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20 నుంచి 24 వరకు సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం కొండపాక సబ్ స్టేషన్ లో బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన టీజీయుఈఈయు - సిఐటియు కొండపాక సెక్షన్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. రాజు, డివిజన్ జాయింట్ సెక్రెటరీ ఎ.రమేష్, సెక్షన్ కోశాధికారి పర్షరాములు, కార్యదర్శి జక్కుల మల్లేశం, ట్రాన్స్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ భాను, కిష్టయ్య, బాలరాజు, మల్లేశం, ప్రేమ్ చందు, నయీమ్ పాష, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ మట్టి రవాణా.. రోజుకు వందల కొద్ది ట్రిప్పులు

నర్సాపూర్,హత్నూర(ప్రజాజ్యోతి)

మండలంలో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోతుంది.పది రోజులుగా అక్రమంగా చెరువులను తోడేళ్ల తొవ్వుతూ మట్టి వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు.తుర్కల ఖానాపూర్ గ్రామ చెరువులో నుండి అక్రమార్కులు ఇష్టానుసారంగా రోజుల తరబడి టిప్పర్ల సహాయంతో వందలకొద్ది ట్రిప్పుల మట్టి తందా తమలైన శైలిలో సాగిస్తున్నారు.అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. దీంతో మండలంలో పలు ఆరోపణలు బలంగానే విన బడుతున్నాయి. స్థానిక అధికారులకు ముడుపులు అంది ఉండొచ్చని, పలువురు గుస గుసలాడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో నుండి మట్టిని రాత్రివేళల తోడేస్తున్న అధికార దృష్టికి ఏమాత్రం వెళ్లకపోవడం విశేషంగా మారింది. ప్రతిరోజు అదే రహదారి గుండా ప్రయాణిస్తున్న అధికారులకు సమాచారం లేక పోవడం హాస్యాస్పదం.ఈ అక్రమ మట్టి రవాణాలను ఎవరు అడ్డుకోకుండా ప్రజాప్రతినిధులు రాజకీయ అండదండలతో వ్యాపారానికి వత్తాసు పలకడం శోచనీయం.మండల అధికారులకు ముడుపులు అందాయని



అనుకోవడం నగ్న సత్యం.మట్టిని తోడేళ్ల తొవ్వేస్తూ లక్ష లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలు చేపట్టి వారిపై చర్యలు తీసుకొని ప్రకృతిక ఖనిజ సంపదలు కావాల్సింది అవసరం ఎత్తయిన ఉంది.ఎన్నిసార్లు అక్రమట్టి రవాణాపై వార్తలు ప్రచురితమైన అధికారులలో ఏమాత్రం చలనం కలగడం లేదు.

# జాతీయ రహదారిపై ఆర్టిఏ తనిఖీలు అడ్డదారులు క్రషర్ల దందాలు...

**- మేడ్చల్ జిల్లా రవల్కోల్ చుట్టుపక్కల ఉన్న క్రషర్ గంగాధర్ల అరాచకం**

**- క్రషర్ టిప్పర్ లారీలకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ లేకనే అడ్డదారులు తొక్కుతున్నారు**

**- ఓవర్ లోడ్లతో రోడ్లను ధ్వంసం చేస్తున్న క్రషర్ దందాదారులు**

**- రంగారెడ్డి జిల్లా క్రషర్ల టిప్పర్ లారీల అడ్డదారుల దందా మెదక్ జిల్లాకు**

మనోహరాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి)



మెదక్ జిల్లా ఆర్టిఏ తనిఖీలు ముమ్మరంగా జాతీయ రహదారిపై కొనసాగుతున్నాయి. వీటిని గమనించిన క్రషర్ దందా దారులు అడ్డదారులు గ్రామాల మీదుగా పలు పరిశ్రమలకు రాయపోడితో సహా ఇతరత్రా మెటీరియల్ రాయల్టీ లేకుండా కొనసాగిస్తున్నారు. వీటిపై దృష్టి పెట్టాల్సిన మైనింగ్ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడంతోనే అడ్డదారులు తొక్కుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఒక్కో క్రషర్ వద్ద పరిమితికి మించి అడ్డగోలు తవ్వకాలే వీటికి కారణమా లేక మెటీరియల్ తరలించే టిప్పర్ లారీలకు ఫిట్నెస్ లేక ఇన్సూరెన్స్ లేక గ్రామాల మీదుగా టిప్పర్ లారీలను నడుపుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టిఏ అధికారులకు సిద్ధ శుద్ధి ఉంటే గ్రామాల మీదుగా వచ్చే క్రషర్ టిప్పర్ లారీలను తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు.

# గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'సంక్రాంతి-గణతంత్ర' వేడుకలు

**- కళాకారులు, గురువులకు 'కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్' అందజేసిన సముద్రాల వేణుగోపాలచారి**

ముషీరాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :




నేటి యువత దేశ భక్తిని పెంపొందించు కోవాలని మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాలచారి పిలుపునిచ్చారు. సంక్రాంతి, గణ తంత్ర దినోత్సవ వేడుకలను గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కెవి.రమణారావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సముద్రాల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వేణుగోపాలచారి మాట్లాడుతూ పిల్లలకు సాంప్రదాయ కళల శిక్షణ ఇస్తున్న గురువులు, కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి వేదికలను అందిస్తున్న ఏబీసీ ఫౌండేషన్, గ్లోబల్ ఈవెంట్స్, భారత్ ఆర్ట్స్, జై జవాన్ జై కిసాన్, జై కళాకార్ సంస్థల అధినేత లయన్ కెవి.రమణారావు సేవలను కొనియాడారు. ప్రఖ్యాత నాట్యగురువులైన 12 మందిని దైవజ్ఞశర్మ, చకిలం సుధాకర్, డా.పద్మిని నాగులపల్లి, మానస్, డా.నాగుల సత్యంగౌడ్, శ్రీదేవి, లయన్ కెవి రమణారావు తదితరులతో కలిసి సత్కరించి భారత్ వరల్డ్ రికార్డ్స్, కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అతిథులు తిప్పరాజు సంపత్, వాడ్లూరి విజయ్ కుమార్, సత్యం గౌడ్, మర్రి నవ్య రావు, బేబీ శ్రీదేవి, కే.పద్మావతి, డింపుల్ శీర్కే కాసపాగు, రాజు సన్నీ, సంగీత, నాట్య గురువులు కొండపల్లి నవ్య, పోలోజు సత్యం, కుంభం అనిత కిరణ్, హర్షిణి శ్రీనివాస్, తమ్మినేని అనూష, కావూరి నాగజ్యోతి, మనబంజన జనజీ, కే.జోసెఫిన్ పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,జనవరి 10( ప్రజా జ్యోతి ):

పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... నిజాలను నిర్భయంగా వ్రాస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు .సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైన దని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత పత్రికలకే దక్కుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను, ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుడి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):

పఠాన్ చెరువు లోగల జెపి కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్.స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం కనుల పండువగ జరిగింది. అనంతరం శ్రీనివాసునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రాసదములను పుచ్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీసాల రాజు,సీనియర్ నాయకులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు, నివాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరును ఆన్లైన్లో -కోడ్ స్కాన్ ద్వారా తెలియజేయండి

**– జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి ,జనవరి 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**




తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ గురువారం డిజిపి కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న వివిధ రకాల కార్యక్రమాల పై ప్రజా అభిప్రాయ సేకరణ కు గాను క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరిం చడం జరిగిందని జిల్లా ఎస్పీ శుక్రవారం వివరించారు. గతంలో పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న సేవల పై ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాల్స్ ద్వారా ప్రజల అభి ప్రాయాన్ని సేకరించేవారు, కానీ ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి నేరుగా పోలీసుల వ్యవహార శైలి ఎఫ్.ఐ.ఆర్ నమోదు, ఈ చాలన్, మీ సేవ అప్లికేషన్స్ పాస్పోర్ట్ వంటి తదితర అంశాల పై ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయడానికి గానుకోడు అందుబాటులో ఉంటుందని, స్వేచ్ఛగా ఈ క్యూఆర్ కోడ్ ద్వారా మీ అభిప్రాయాన్ని తెలియపరచవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు. మీ అభిప్రాయాలకు విలువనిచ్చి మరిన్ని ఉత్తమ సేవలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్పగారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాథ్ రెడ్డి, జాంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని విష్ణు ఆలయాలను దర్శించుకున్న బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**



ముక్కోటి ఏకాదశి పురస్కరించు కుని విష్ణు ఆలయా లన్నీ భక్తులతో కిట కిటిలాడాయి. స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. ఏకాదశి సందర్భంగా స్వామి వారికి తెల్లవారు జాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్ పల్లి, భరత్ నగర్, బేగంపేట, మోతి నగర్ ల లోని రంగనాథ స్వామి, వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ చల్లగా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 20నా ఛలో సిద్దిపేట్

**చిన్నకోడర్, జనవరి 10 (ప్రజా జ్యోతి):**



వెయ్యి గొంతులు లక్ష డప్పులుఎస్సీ వర్గీకరణ తోనే అందరికీ న్యాయం. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం తుది దశకు చేరింది.ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెరిక పరశురాములు. మన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం తుది దశకు చేరిందని.. ఎందరు ఎన్ని కుట్రలు పన్నినా ఎస్సీ వర్గీకరణ ఆపలేరని ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెరక పరశురాములు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళాకారుల రథయాత్ర చిన్నకోడూరుకు చేరుకుంది .. ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారుల రథయాత్ర ఇన్చార్జి డప్పుల్లో రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదిగ ఉపకులాల ప్రజలందరూ ఏకం కావలసిన అవసరం ఆసన్నమైందని అందుకోసం గ్రామ గ్రామాన దండోరా వేసి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే ధర్మ యుద్ధ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు కానున్న సిద్దిపేటలో జరిగే సభకు మాదిగ ఉపకులాల ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. న్యాయబద్ధంగా మనకు రావాల్సిన వాటా కోసం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ అడ్డుకోవాలని కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. చిన్న కోడూరు పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పు సప్పులతో ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారుల రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాలవేసి వేశారు. అనంతరం కళాకారులు తన ఆటపాటలకు ప్రజలు చైతన్యం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం. ఎస్ .పి. జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్ ,న్యాయవాది జేరుపోతుల యాదగిరి , బొబ్బూరు బాలకృష్ణ, జంగపల్లి రాజు, రాజయ్య మన్నె రాములు, కామ శ్రీనివాస్, రామచంద్ర మురళి, కళాకారులు ముక్క పల్లి శ్రీనివాస్ ,ఇనుప సురేష్, దుబ్బాక శ్యాంసుందర్, కొమ్ము శంకర్ బిక్షపతి కొమ్ము రమేష్ చిట్యాల రమేష్ బిక్షపతి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నికేతన్ మోడల్ హై స్కూల్ లో ముత్యాల ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):**



సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ లో గల విద్యానికేతన్ మోడల్ హై స్కూల్ లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ. .పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగిం చేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ రామాచారి, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**– జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 9 ,ప్రజా జ్యోతి న్యూస్ :-**




ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం కలెక్టరేట్ సమావేశంలో మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు . ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియరెన్స్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.రెవెన్యూ అధికారులతో పాటు, మీసేవ సంబంధిచిన ఆన్లైన్ సమస్యల పై ఇ డి ఏం ఉదయ్ ను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు , పెండింగ్ వివరాలు ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా నిర్ణీత రోజులలో ఇవ్వాలి . కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెండింగులో లేకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ఆర్డీఓలు ,తహసీల్దార్లు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# చేసే ప్రతి పని విజయం సాధించాలి

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వాదశమి చేసుకున్న మాజీ ఎమ్మెల్యే
- ప్రత్యేక పూజలతో పాటు పండితుల ఆశీర్వచనాలు
- స్వామివారిని దర్శించుకున్న నందిగామ సిఐ ప్రసాద్ దంపతులు



**నందిగామ, జనవరి 10(ప్రజాజ్యోతి):**

కలియుగంలో పిలిస్తే పలికే దైవంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా ఆ శ్రీమన్నారయణుడ్ని భావిస్తారని వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయనను దర్శించుకున్న ప్రతి భక్తుడికి ప్రతి పనిలో విజయం వరించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అగనూరు బస్వం, నందిగామ సిఐ ప్రసాద్ దంపతులు, అదేవిధంగా పలువురు ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనంతో పాటు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులు బక్కని నరసింహులు వారికి వేద పండితులచే ఆశీర్వచనాలు ఇప్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణుడు ఆశీస్సులు మీపై ఎల్లప్పుడు ఉండాలని.. వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి వేళ.. మూడు కోట్ల దేవతల అనుగ్రహంలో మీరు చేసే ప్రతి పని కూడా విజయం సాధించాలని, ఆదేవుడి అనుగ్రహంలో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటూ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు అని ప్రతాప్ రెడ్డి మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తోపాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు, జర్నలిస్టులు కేపీ భాస్కర్ రాఘవేందర్ గౌడ్, యువ నాయకుడు మురళీమోహన్ అప్పి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ వస్త్ర వైభవాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

- ఫ్రాంటియర్ రాస్ క్రియేటివ్ డైరెక్టర్ గౌరాంగ్ బాత్రా



**శేరిలింగంపల్లి,జనవరి10 (ప్రజాజ్యోతి):**

భారతీయ వస్త్ర వైభవాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని ఫ్రాంటియర్ రాస్ క్రియేటివ్ డైరెక్టర్ గౌరాంగ్ బాత్రా తెలిపారు.భారతదేశం సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసే ఉద్దేశంతో లగ్జరీ ఫ్యాషన్ బ్రాండ్ ఫ్రాంటియర్ రాస్ శృంగార్ శృంఖలా పేరుతో హైదరాబాద్ స్టోర్లో ఈవెంట్ నిర్వహించింది.ఈ సందర్భంగా బాత్రా మాట్లాడుతూ... భారతీయ సాంస్కృతిలో చీర ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ వేడుక ఉద్దేశం అన్నారు.ఈ ఐకానిక్ వస్త్రానికి గౌరవం తీసుకురావడంలో ఈ ఈవెంట్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.భారతీయ వస్త్రాల అందం, నైపుణ్యాన్ని మా బ్రాండ్ ద్వారా ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అతిథి పింకీ రెడ్డి మాట్లాడుతూ 'అలంకారం' అనే భావన మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. చీర అలంకారానికి అత్యుత్తమ ప్రతీక అన్నారు. ఇది మన వారసత్వ సంపదని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతినిధిగా నిలుస్తుందని చెప్పారు. ఈ వేడుకలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రిద్ధిమా కపూర్ సాహ్నీ మాట్లాడుతూ చీర భారతదేశం తాలుకా విభిన్న వస్త్ర వారసత్వాన్ని ప్రదర్శించే కాన్వాస్ అన్నారు. ప్రతి ప్రాంతం, ప్రతి సంఘం, ప్రతి చీర హస్తకళ, అందం యొక్క ప్రత్యేక కథను చెబుతుందని చెప్పారు. చీర సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమంలో భాగమైన ఒదుకు సంతోషంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతిలో అలంకరణకు ఉన్న ప్రాముఖ్యతను.. ముఖ్యంగా చీర తాలుకా విశేషాలను పంచుకునేందుకు ఉద్దేశించిన ఒక ఆలోచనాత్మక చర్చ ఇది. ఈ కార్యక్రమానికి అక్షత్ కపూర్ మోడరేటర్గా వ్యవహరించారు. ఈ ఈవెంట్ను ఆర్చీ పరాంజీ, బాబీ కంధారి సహా సమర్పకులుగా వ్యవహరించారు. ఈ వేడుకకు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ సామాజిక, సాంస్కృతిక, వ్యాపార రంగాల ప్రముఖులు హాజరయ్యారు. పద్మజా రెడ్డి, ఎలాహే హిప్టూల్లా, శుభ్రా మహేశ్వరి, దివ్యా రెడ్డి సల్లా, అనామ్ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర క్రిమినల్ అరెస్ట్

- గోవాకు ప్రత్యేక టీం తో వెళ్లి ఆఫీస్ ఖాన్ అరెస్ట్
- ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు



**సంగారెడ్డి ,జనవరి 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

గోవా నుంచి హైదరాబాద్ తో పాటు మెదక్ సంగారెడ్డి ఇతర రాష్ట్రాలకు మద్యం అక్రమంగా సరఫరా చేసే నొటోరియల్ క్రిమినల్ పిడి యాక్టులో నిందితుడు ఆఫీస్ కానును జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ కి చెందినటువంటి ఆఫీస్ ఖాన్ చాలా కాలంగా గోవా నుంచి పలు ప్రాంతాలకు అక్రమంగా మద్యం రవాణా చేస్తూ ఉన్న కేసు ల్లో ఆఫీస్ ఖాన్ నిందితుడిగా ఉన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి తప్పించుగా తిరుగుతున్నటువంటి ఎనిమిది తొడిని వెంటనే అరెస్టు చేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణ కి ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు ఒక ప్రత్యేకతీమను ఏర్పాటు చేశారు. ఈ టీం గోవాకు వెళ్లి గోవా పోలీసుల సహకారంతో నిందితుడిని అరెస్ట్ చేసి జహీరాబాద్ కు తీసుకువచ్చారు. జహీరాబాద్ తో పాటు శంషాబాద్ చేవెళ్ల కుత్బుల్లాపూర్ ఇతర ఇతర రాష్ట్రాల్లో అనేక కేసుల్లో నమోదయి ఉన్నాయి. 2016 సంవత్సరంలో నాలుగులోళ్ల మద్యాన్ని అక్రమంగా తెలంగాణకు సర్పంచి చేస్తున్న సమయంలో మద్యాన్ని సీజ్ చేసి పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు. జహీరాబాద్ ఎక్సైజ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరెడ్డి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఐదేళ్ల నుంచి తప్పించుకు దొరుకుతున్నటువంటి నొటోరియల్ క్రిమినల్ ని పట్టుకొని అరెస్ట్ చేయడం పట్ల ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలా సన్ రెడ్డి అభినందించారు.

## ఆశ వర్కర్స్ ల జీతాల పెంపు పై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా




**బాలానగర్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశ వర్కర్స్ ల జీతాల పెంపు పై అసెంబ్లీలో మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ఎన్నో ఏళ్ళు గా పేద ప్రజలకు, గర్భిణీ స్త్రీలను కంటికి రెప్పలా చూసుకుంటూ సేవలు అందిస్తున్న ఆశలకు కనీస వేతనాలు 18000రూ పిక్సిడ్ వేతనం గా ఇవ్వాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీలో సమావేశాలలో ఆశల సమస్య పై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశల పక్షణా మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆశలకు కనీస వేతనం రూ18000 ఇవ్వాలని లేని పక్షంలో ఆశలను, కార్మికలను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ లీడర్లు అనిత, సబియా ఆశలు వినోద, పుష్ప, భాగ్యలక్ష్మి, ఎం లలిత, పద్మమ్మ, రేణుక, మంజుల, కవిత, అపర్ణ, రాజేశ్వరి, స్రవంతి, శ్వేతా, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

మాదిగలకు తెలంగాణ రాష్ట్రం లో 12% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో మాదిగ విద్యార్థి, మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా: పిడమర్తి రవి నాయకత్వంలో విజయవంతం చేయాలని మాదిగ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు కోరారు.

## వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్న పులిమామిడి రాజు



**సంగారెడ్డి , జనవరి 10,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామం నందు స్వయంభుగా వెలసిన శ్రీ గోదా సమేత అద్భుత వెంకటేశ్వర స్వామివారిని శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తమ సతీమణి పులిమామిడి మమత, కుమారుడు మనోజ్ లతో కలిసి ఉత్తరద్వారం ద్వారా స్వామి వారిని దర్శించు కోవడం జరిగింది. తదుపరి ఆలయకమిటీ వారు పులిమామిడి రాజును దుశ్యాలువాతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ క్షత్రజ్ఞులు, అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, సభ్యులు సుధాకర్ గుప్తా శ్రీనివాస్, రుమాండ్ల రాజు, జగదీశ్వర్ పంతులు, షోలాపురం రాజు, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మాదాపూర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మున్సిపల్ శాఖామంత్రి శ్రీధర్ బాబు కి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి డివిజన్ అభి వృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనులు చేపటేందుకు కృషి చేస్తాం అన్ని ఆయన అన్నారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శుక్రవారం సాయి నగర్ తండా నందు రూ.30.00 లక్షలు/గోకుల్ ప్లాట్స్ నందు రు.186.00లక్షలు, ఇజత నగర్ వికర్ సెక్షన్ నందు రు.25.00లక్షలు, కాకతీయ హిల్స్ నందు రు.16.20లక్షలు, నవభారత్ నగర్ నందు రు.50.00లక్షలు, మియపూర్ మెట్రో స్టేషన్, కాల్వరీ చర్చ్ రోడ్ రు.33.00లక్షలు, ఆదిత్య నగర్ నందు రు.18.00లక్షలు, యశోద హాస్పిటల్డ్ నందు రు.46.00లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్లు మరియు బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# దోమలు బాబోయ్ దోమలు వణుకుతున్న ప్రజలు



### - పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**శేరిలింగంపల్లి, జనవరి 10(ప్రజా జ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వర్షాకాలం ముగిసిపోయి చలికాలం కావడంతో పరిసరాలన్ని గడ్డి, చిన్న చిన్న మొక్కలతో పచ్చగా మారిపోయాయి.ధీంతో పాటే దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి మనుషుల మీద దండ యాత్ర చేస్తున్నాయి. వాటిని లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం తో అవి మరింతగా వృద్ధి చెందాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు,బస్తీల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు,కాలనీ వాసులు తెలిపారు.గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందనీ, వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతం లో పిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని, మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు. దోమల మందు పిచికారీ చేయాలి, గ్రామస్తులు మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో, నీరు నిలువ ఉండే ప్రాంతాలు, చెరువు చుట్టూ దోమ నివారణకు స్ప్రే లు పిచికారీ చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా పిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు. వైరల్ ఫీవర్ లు వచ్చే అవకాశం ఉంది.. అసలే వర్షాకాలం కావడంతో సాధారణంగా వైరల్ ఫీవర్ లు వస్తుంటాయి. పైగా దోమలు ఎక్కువవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.గ్రామం లో, గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు,మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు, పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగ దానికి కారణ మాయ్యా యని, వీటిని తొలిగి ంచాలని అధికారుల ను గ్రామస్తులు కోరుతు న్నారు. ఫాగింగ్ తో పాటు, దోమల నివారణకు మందుల ను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారు. అధికారు లు చర్యలు తీసుకోవాలి - గణేష్ ముదిరాజ్ దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన అన్నారు.



## జేఎన్‌టీయూహెచ్ కాంటీన్ కుంభకోణం పై తగిన చర్యలు తీసుకోవాలి... ఏబీవీపీ

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) కాంటీన్ విషయంలో జరిగిన కుంభకోణం పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందించారు. 2020 నుంచి శ్రీ సాయి క్యాటరర్స్ నిర్వహిస్తున్న క్యాంటీన్ అ తరువాత ఎటువంటి టెండర్ లేకుండా క్యాంటీన్ నడుపుకుంటూ అనేక నిబంధనలను ఉల్లం ఘిస్తూ, విశ్వవిద్యాలయానికి ఆర్థిక నష్టాన్ని కలిగించింది. శ్రీ సాయి క్యాటరర్స్‌కి అనధికారంగా పొడిగింపులు ఇచ్చి, సరైన కారణాలు లేకుండా నూతన టెండర్ ప్రక్రియను నిర్వహించక పోవడం వల్ల యూనివర్సిటీకి దాదాపు కోటి రూపాయల నష్టం జరిగింది. యూనివర్సిటీ అనుమతి లేకుండా పానీ పూరీ స్టాల్, కోకా కోలా స్టేషన్, ఫ్రాంకీ స్టాల్ వంటి అనధికార స్టాల్స్ నడుపుతున్నారు. జూన్ 2024లో జిహెచ్ఎంసి తనిఖీ నిర్వహించగా, పరిశుభ్రమైన పరిస్థితుల లేమి, కాలం చెల్లిన పదార్థాలను వంటకాల్లో వాడుతున్నట్లు బయటపడింది. అయినప్పటికీ శ్రీ సాయి క్యాటరర్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయాలను గతంలో కూడా యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోని యూనివర్సిటీకి జరిగిన ఆర్థిక నష్టాన్ని వెంటనే తిరిగి వసూలు చేయాలని, యూనివర్సిటీని మోసం చేస్తూ అనధికార స్టాల్స్ నడిపినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ కు ఏబీవీపీ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ, "ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఏనాడు ఆర్థిక సహాయం కానీ ఫీజు మాఫీ కానీ చెయ్యలేదు కానీ కాంట్రాక్టర్లకు మాత్రం నాణ్యత లేని ఆహారం పెట్టినా కూడా వాళ్లకి టెండర్ అనేదే లేకుండా ఎటువంటి రుసుము లేకుండా క్యాంటీన్ ను నడపడానికి అనుమతించడం వెనుక ఉన్న అందరి మీద చర్యలు తీసుకోవాలని అన్నారు. జేఎన్‌టీయూహెచ్‌లో కాంటీన్ అక్రమాలు మాత్రమే కాకుండా అనేక కుంభకోణాలు జరుగుతున్నాయి. వాటన్నింటినీ బయటపెట్టి, న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం చేస్తుందని, విశ్వవిద్యాలయంలో పారదర్శకత కోసం మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీస్ కోకన్వీనర్ నాగరాజు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ పూజిత్, రిషి, జగన్, అరవింద్, ఇస్మైల్, గౌతమ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం

నారాయణఖేడ్:

ప్రతి ఒక్కరు విద్యార్థులు స్వామి వివేకానందన స్ఫూర్తిగా తీసుకొని వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం విద్యార్థులను కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 162 వ స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులందరూ స్వామి వివేకానంద జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని వాళ్లు జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఉపయోగించుకోవాలని బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు. ఏబీవీపీ పట్టణ సంయుక్త కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ... దేశ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల పై యువతపై ఎంతగానో ఉన్నదన్నారు అదేవిధంగా యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. భారతీయ సాంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. మనలో దాగి




ఉన్న శక్తి సామర్థ్యాలను దేశం కోసం సమాజం కోసం వినియోగించాలని కోరారు. అదే విధంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్, ఉపాధ్యాయులు నర్సింలు, సత్యం సార్ , జిల్లా కన్వీనర్ రాజు, ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడికి ప్రతిష్టాత్మక పురస్కారం

## -డాక్టరేట్ అందుకున్న తెప్ప శ్రీనివాస్




నాగర్ కర్నూల్, జనవరి 10 ప్రజా జ్యోతి

లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ లయన్ తెప్ప శ్రీనివాస్ ను "సేవా ఫౌండేషన్" మరియు "లయన్స్ క్లబ్" ద్వారా చేసిన సమాజ సేవలకు గుర్తింపుగా శుక్రవారం చెన్నై పట్టణంలో "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో "రాజా అన్నమలై మంద్రం" లో గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. విద్యా, వైద్యా, సామాజిక రంగాలలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు గాను లయన్ తెప్ప శ్రీనివాస్ డాక్టరేట్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లయన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనార్థులను, అభాగ్యులను ఆదుకోవడం కంటే గొప్ప సేవ, ఆనందం మరొకటి లేదని సంపాదనలో కొంత మొత్తాన్ని అభాగ్యుల కొరకు కేటాయించాలని, మానవసేవయే మాధవసేవ అని మనం జీవించాలి, ఆ జీవితం చుట్టూ ఉన్న సమాజానికి మేలు చేసేలా ఉండాలని, మనకు చేతనైనంతలో పదిమందికి సహాయం చేయాలని అన్నారు. డాక్టరేట్ అవార్డు సమాజ సేవ చేసేందుకు మరింత బాధ్యతను పెంచిందని, నా జీవితం మొత్తం సమాజసేవకే అంకితం చేస్తానన్నారు. డాక్టరేట్ అందుకున్న తెప్ప శ్రీనివాస్ ను పాలెం గ్రామ ప్రజలు, లైన్స్ క్లబ్ సభ్యులు, మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

## -విద్యుత్ షాక్‌తో ఓ ఎద్దు మృతి

తాండూర్ జనవరి 10 ప్రజా జ్యోతి:

పాత తాండూర్ కు చెందిన నారా సుదర్శన్ రెడ్డి అనే రైతుకు చెందిన రెండు ఎడ్లను జగ్గప్ప అనే వ్యక్తి కాగ్న నది శివారు ప్రాంతంలోని వ్యవసాయ పొలం వద్ద మేతకోసం తీసుకెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా దారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఎద్దు తగలడంతో విద్యుత్ షాక్ కు గురైన ఓ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ ఫార్మర్ వద్ద కంచ ఏర్పాటు చేసి భద్రతపరంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్న కనికరించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం నేలకు మీటర్ ఎత్తులో ఉండటంతో అత్యంత ప్రమాదకరంగా మారిందని చెప్పారు. ఇలాగే



ఉంటే మరింతగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

# రావి ఆకుపై పోతుల సంగారెడ్డి చిత్రం పట ఆవిష్కరణ



నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి) జనవరి 10

సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ పట్టణం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్ మరియు యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ సంయుక్తంగా పుల్కుర్తి గ్రామం కి చెందిన మాజీ ఎంపిటిసి పోతుల సంగారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మనూర్ మండల అధ్యక్షుడు సుభాష్ రావు పాటిల్ మరియు యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ గారు మాట్లాడుతూ..నిష్కల్మషం మీ వ్యక్తిత్వం పరోపకారం మీ తత్వం. సమయానికి స్పందించే గుణం. సమస్యను చేదించే నైజం. నిగర్వ చిరునవ్వు. నిస్వార్థ కార్యశీలుడు. మిత్ర రత్నాల రథసారథి... ప్రేమానురాగాల అంబుధి... ఆపత్కాలంలో ధైర్యం నింపే ధీశాలి పేదల కష్ట దుఃఖాలలో వెన్నుండే స్నేహశీలి .సహకారానికి నిలువుటద్దం ఆత్మీయ పలకరింపులో మకరందం అయిన సేవలు గుర్తించి పుట్టినరోజు సందర్భంగా లిప్ ఆర్టిస్టు గుండు శివకుమార్ రావి ఆకుపై చిత్రపటాన్ని గీసి ఫ్రేమ్ బహుమతిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతుల సంగారెడ్డి కుమారుడు పోతుల మహిపాల్ రెడ్డి కి అందజేసి నా చేత ఆవిష్కరించడం గొప్ప సానుభూతి పొందుతున్న అన్నారు . నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ఆరాటపడి వ్యక్తులు సేవా కార్యక్రమాలు చేయడానికి మరింత ముందుకు రావాలని ఆశిస్తున్నాను అన్నారు.అయన పుట్టినరోజు సందర్భంగా అందరి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్య క్రమంలో ఇనందార్ మాలిక్, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహా ప్రదర్శన



## -ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే చేపట్టాలి
## -నేడు జరిగే రథయాత్రను జయప్రదం చేద్దాం.
## -ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ల పిలుపు

తాండూర్ జనవరి 10 ప్రజాజ్యోతి:

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తలపెట్టిన మహా ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన సభకు నియోజకవర్గంలోని ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. శనివారం రోజు బషీరాబాద్ మండల కేంద్రం నుండి ప్రారంభం కానున్న రథయాత్రను జయప్రదం చేయాలని తాండూర్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు జరగక ముందే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తు తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలకు రానున్న ప్రచార కళనేతల రథయాత్రను అన్ని మండలాల మాదిగ ఉప కులాల ప్రజలు సామాజిక న్యాయాన్ని సమర్థించే ప్రజలు కలిసి వచ్చి ఈ రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలరాం మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జాని మాదిగ, బాలరాజు మాదిగ, అరవింద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మందు బాబులకు ఒక్కరోజు జైలు శిక్ష, జరిమానా

-మరో 15 మందికి 2,500ల చొప్పున జరిమానా

-మైనర్లు, మందుబాబులే టార్గెట్




తాండూరు జనవరి 10 (ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఇద్దరూ మందుబాబులకు ఒకరోజు జైలు శిక్ష మరో 13 మందికి 1000 రూపాయల చొప్పున జరిమానా విధించిన న్యాయస్థానం. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా 18 ఏండ్లలోపు వయసు కల్గిన మైనర్లు నడిపే వాహనాలపై తాండూరు పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రోజు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 15 మందిపై కేసునమోదు చేసిన పోలీస్ లు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమ హారతి, ఐఏఎస్ ముందు హాజరపరచగా కేసును పరిశీలించిన తదుపరి పై విధంగా తీర్పు వెల్లడించారని సిఐ పేర్కొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం



పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మ కతను, కళలను వెలికి తీయడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పరిగి మండలం లోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానో పాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలిపారు. శుక్రవారం పాఠశాల లో సంక్రాంతి పండుగ సంబరాలను ప్రారంభిస్తూ ప్రాధాన్య తను వివరిస్తూ బాలురకు గాలి పటాలు ఎగరవేసే పోటీలను, బాలికలకు ముగ్గులు రంగవల్లిలా పోటీలను నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేయడంలోనూ ముగ్గుల పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ యశోదబాయి...
- తర్నికల్ తాండలో విజయవంతంగా ముగిసిన వైద్య శిబిరం...

కల్వకుర్తి జనవరి10( ప్రజా జ్యోతి):

ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ యశోదబాయి పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ తాండలో మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి తరుపున డాక్టర్ యశోద బాయి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యశోదబాయి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పల్లె ప్రాంత ప్రజలకు మహిత ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపుగా 252 మందికి వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ వైద్య



శిబిరంలో డాక్టర్ సురేష్, ఆసుపత్రి మేనేజ్మెంట్ షేక్ ఏజాస్, కిరణ్,సిబ్బంది, ప్రేమ్, అజహర్,శివ,నరేష్,కర్ణాకర్, సాయి, హరి, తులసిరామ్, సాయికృష్ణ, నాను,గీత,మేరీ, దామిని,గ్రామ మాజీ సర్పంచ్లు సోమ్లనాయక్, ఆర్ రాజు,మాజీ వార్డు సభ్యులు గుండియా నాయక్, లక్ష్మణ్ నాయక్,సక్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు కల్వకుర్తి జూనియర్ కళాశాల విద్యార్థిని..

కల్వకుర్తి జనవరి10( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని దేరంగుల ఆరాధ్య జాతీయ స్థాయిలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయింది. కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు దేరంగుల చంద్రమౌళి కూతురు ఆరాధ్య తల్లిదండ్రులు అధ్యాపకుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల శుక్రవారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ రాంరెడ్డి,బాల్ బ్యాడ్మింటన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కుడుముల కిషోర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి మాట్లాడుతూ ఆరాధ్య తన తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు , మానసిక ఉల్లాసం పొందడానికి ఆటలు ఎంతో అవసరమని అన్నారు. ఈనెల జనవరి17,18 తేదీల్లో మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో జరిగే బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు కుడుముల కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో




రాణించే విద్యార్థులకు ఎల్లవేళలా తాము అండగా ఉంటామని అన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఆరాధ్యను ఎంపిక చేసిన రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వేనయ్య,అధ్యాపకులు సదానందంగౌడ్,రమాకాంత్ మల్లేష్, రాజేష్, భీమేష్, లక్ష్మీకాంత్ సాగర్, జుబేర్, బాలరాజ్,పరశురాం, లక్ష్మయ్య, నర్సింహులు,అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులను ఆదుకోవడమే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

రాయపోల్ జనవరి, 10 ప్రజా జ్యోతి:

అనాథలు, అభాగ్యులకు మానవత్వంతో ఆదుకొని తమ వంతు సహాయం చేస్తూ భవిష్యత్తు పై భరోసాను కల్పించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో తల్లి మరణించి తండ్రి మతిస్థిమితం కోల్పోయిన ముగ్గురు పిల్లలకు నిత్యావసర సరుకులు,బట్టలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం దర్శనం నాగమణి, నర్సింలు దంపతులకు రాజేందర్, హరికృష్ణ,చందు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య భర్తలు రోజు వారి కూలీ చేసుకుంటూ బ్రతుకుతుండేవారు. పది రోజుల క్రితం అనారోగ్యంతో నాగమణి అస్వస్థకు గురై ఆరు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరం. నాగమణి భర్త నర్సింలు మతిస్థిమితం కోల్పోయి నాగమణి అంత్యక్రియలు కూడా పాల్గొనకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. గురువారమే గ్రామస్తులు ఇంటికి తీసుకొచ్చారు. అతనికి భార్య మరణించిన విషయం కూడా తెలియకపోవడం ఎంతో విషాదకరం. వీరిది కడుపేదరిక కుటుంబం కావడంతో నాగమణి అంత్యక్రియలు గ్రామస్తులు చాందాలు వేసుకొని నిర్వహించారు. వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. కనీసం నివాసం ఉండే ఇల్లు కూడా శిధిలావస్థలో అధ్వానంగా ఉంది. కాబట్టి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా మా వంతు సహాయం అందజేయడం జరిగిందని ఈ ముగ్గురు అబ్బాయిలను ఆదుకోవాలని మానవతవాదులు, ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నె గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బాకి నర్సింలు,బాకీ బాలేష్,పిట్ల స్వామి, గ్రామస్తులు స్రవంతి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా పంచాయతీ ఎన్నికలు





**– భావి భారత పౌరులుగా విద్యార్థులు ఎదగాలి**

**– జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపోల్ జనవరి ,10 ప్రజా జ్యోతి:**

విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శు క్రవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా పంచాయితీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమూనా గ్రామ పంచాయతీ ఎన్నికలు, గ్రామ సభను చక్కగా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల ప్రదర్శనను పరిశీలించి విద్యార్థులు అవినీతి లేని భారతాన్ని నిర్మించాలని మంచి ఉద్యోగాల్లో రాజకీయ రంగాల్లో రాణించాలని తెలియజేశారు.నిజమైన ఎన్నికలను మరిపించేలా పిల్లల ప్రదర్శన ఉందని కొనియాడారు. పల్లెలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అన్న గాంధీ మాటలను నిజం చేయాలంటే ప్రలోభాలకు లొంగని రాజకీయాలు రావాలని కోరుకున్నారు. అలాగే విద్యార్థులందరూ మీ తల్లిదండ్రులకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి మంచి నాయకులను ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ నమూనా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ కె. జస్వంత్, ఉప సర్పంచ్ కె. నిఖిలేష్, గ్రామ కార్యదర్శి జే.వైష్ణవి, వార్డు సభ్యులు ఎం. రఘు, వై. గోవర్ధన్, జి.సౌమ్య,కే. జస్వంత్, ఎం. జయరాజు, ఎం.రేణుక, కే.ధనుష్, కే.ధ్రువక్షిత్, కే.జస్వంత్, కే.నిఖిలేష్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యానారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగరాజు, ఏఎస్ఐ దేవయ్య, ఏపిపిసి చైర్ పర్సన్ లావణ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సావిత్రి, నర్సింగరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఆశాల ధర్నా

**దుబ్బాక, ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా దుబ్బాక లొ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాల ధర్నా నిర్వహించి జనార్దన్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మట్లాడుతూ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయాలని, ఆశాల సమస్యలపైన తమరు రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని,అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు ప్రకటనతో పాటు ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆశా వర్కర్లకు ప్రమోషన్,పిఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించామని ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చి ఆశాలను విస్మరిస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని,2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, సందర్భంగా కమీషనర్ గారు స్పందిస్తూ



రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని ఇతర సమస్యల పైన పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అదికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. ఆశాల సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశామని తెలిపారు. కావున పై అంశాలను పరిశీలించి, పరిష్కారం చేయాలని, డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రవీణ సిఐటియు దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ ఆశ వర్కర్లు చంద్రకళ సంతోష బాబాయ్ మాలతి కవిత సుజాత బాలమణి లక్ష్మి భాగ్యమ్మ వివిధ మండలాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రాంతీయ ఆసుపత్రి దుబ్బాక లో మరో అరుదైనా ఆపరేషన్

**దుబ్బాక,ప్రజాజ్యోతి:**

దుబ్బాక చెందిన గుండ్ల అపర్ణ గత రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ దుబ్బాక ఆసుపత్రికి వస్తే డాక్టర్ హేమరాజ్ సింగ్ ఆమెకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో మల్టిపుల్ ఫైబ్రాడ్ గడ్డలు ఉన్నాయని నిర్ధారణ చేసి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 5కేజీ ల మల్టిపుల్ పై బ్రాయిడ్స్ తో పాటు గర్భసంచిని కూడా తొలగించడం జరిగింది అని అన్నారు.ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ ఆపరేషన్ లో డాక్టర్ హేమరాజ్ సింగ్ ,మత్తు డాక్టర్ రాఘవేందర్,ఆరోగ్యశ్రీ సిబ్బంది శ్రీహరి, నవీన్, మహిపాల్, ఓటి సిబ్బంది, కమలాకర్, సుమలత, శోభ కల్పన , శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేటి నుండి జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**జహీరాబాద్, జనవరి10( ప్రజా జ్యోతి న్యూస్)**

స్థానిక యం ఆర్ హెచ్ ఎస్ గ్రౌండ్ గార్డెన్ నగర్ అల్లిపూర్ జహీరాబాద్ లో రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ 11 జనవరి న ప్రారంభించి 15 జనవరి 2025 వరకు ఐదు రోజుల పాటు క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిబి గార్డెన్ డే అండ్ నైట్ షార్ట్ బౌండరి క్రికెట్ టోర్నమెంట్ లో నియోజకవర్గ గ్రామాల క్రైస్తవ యువత క్రికెట్ జట్లు పాల్గొంటాయని తెలిపారు., ఈ టోర్నమెంట్ లో 32 టీంలు పోటీ పడ్తున్నట్టు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు పురస్కారంగా 55,555 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 33,333 రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 3,333 రూపాయలతో పాటు మెమొంటో బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు ఇజ్రాయిల్ బాబితో పాటు సభ్యులు జోన నరేష్, ఎ.ప్రవీణ్, లావన్, వింకుల్, నాతాన్, పవన్, ప్రవీణ్ జోన్స్, నవీన్ చింటూ, స్వరాజ్, బాబీ, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.



**జగదేవపూర్: జనవరి 10(ప్రజాజ్యోతి)**

పశు ఆరోగ్య చికిత్సల కోసం ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ కొండల్ రెడ్డి అన్నారు. మండల పరిధి అలిరాజ్ పేటలో పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశువైద్య, సంవర్ధక జగదేవపూర్ శాఖ సంయుక్త ఆధ్వర్యం లో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిసులు శ్వేత, జేస్సీ మాట్లాడుతూ.. ఉచిత పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ఓ వరమని, ప్రతి రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోరారు. కాలానుగుణంగా సోకే ప్రతి వ్యాధి నివారణకు ముందస్తు టీకాలను వేయించాలని సూచించారు. 12 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 6 గర్భకోశ వ్యాధి చికిత్స, 25 పశువులకు సాధారణ చికిత్సలు, 18 దూడలకు నట్టల మందు పంపిణీ చేశారు. 32 పశువులకు గాలికుంటూ, 42 తెల్ల పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బి ఎం సి యు మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, గోపాల మిత్ర సూపర్ వైజర్ భాస్కర్ గౌడ్, వివి శ్రీనివాస్, గోపాల మిత్రులు , యాదగిరి, కనక స్వామి, గౌరయ్య, సర్వర్ ఖాన్, ఓఎస్ హరిప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్



జగదేవపూర్: జనవరి10 (ప్రజాజ్యోతి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగుల్ నందు ఉదయం విశ్వ హిందీ దివస్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుసూయ గారు మాట్లాడుతూ హిందీ భాషను ప్రపంచవ్యాప్తంగా గుర్తించడం సంతోషకరమైన విషయం అందువలన వల్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. హిందీ ఉపాధ్యాయురాలు ఆర్ సంధ్య కుమారి గారు మాట్లాడుతూ హిందీ భాష ప్రపంచవ్యాప్తంగా మాట్లాడే భాషల్లో మూడవ స్థానంలో ఉన్నదని అందువల్ల హిందీ భాషను నేర్చుకోవటం వల్ల ఉపాధి అవకాశాలు కూడా మనదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా లభిస్తాయి అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీ, ఉపన్యాసపోటీ మరియు పాటల పోటీలను నిర్వహించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





హుస్నాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళ ఇంగ్లీష్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ సూర్యుడు దక్షిణాయన నుండి ఉత్తరాయానికి ప్రయాణం చేస్తున్నప్పుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించడం ద్వారా ఈ సంక్రాంతిని మకర సంక్రాంతి పేర్కొంటారని తెలిపారు. ఈ సమయంలో రైతులందరికీ పాడి పంటలు బాగా పండి చేతికంద వస్తాయని కావున ఈ పండుగను ఘనంగా జరుపుకుంటామని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థి, విద్యార్థులు కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో పల్లెటూరు వాతావరణాన్ని వచ్చేలా అలరించారు. అదేవిధంగా విద్యార్థుని, విద్యార్థులు హరిదాసు వేషధారణ, సోది చెప్పే వేషధారణ, రైతుల వేషధారణలో చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్, శైలేందర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

- డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి
- పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దు
- మద్యం తాగి వాహనాలను నడపవద్దు
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ




హుస్నాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ లతో కలిసి ఏసీపీ సతీష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్కు చేయవద్దని సూచించారు. ప్రయాణికులకు, వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆటోలు నడుపుకోవాలని సూచించారు. ఆటోలు సీరియల్ వైస్ గా ప్రయాణికులను ఎక్కించుకొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. అదే సమయంలో షాపు ఎదురుగా ఆటోలు పెట్టి షాపు యజమానులతో గొడవలు పడవద్దని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలను నడపాలని సూచించారు. గడిచిన ఒక్క సంవత్సరంలోనే జరిగిన రోడ్డు ప్రమాదాలలో 1,70,000 మంది వరకు మరణించగా మరో 4,30,000 మందికి పైగా గాయాల పాలయ్యారని తెలిపారు. వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా నడపాలని రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకూడదన్నారు. ఏమరపాటుగా చేసి తప్పిదం వల్ల జరిగే ప్రమాదాలతో ప్రమాదం బారిన పడిన వ్యక్తుల కుటుంబాలు ఇబ్బందుల పాలు కావల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అది మన కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీ విషయంలో ఉన్న సమస్యను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి దానితోపాటు మిగతా సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఎట్టి పరిస్థితుల్లో జాగ్రత్తగా వాహనాలు నడపరాదని సూచించారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేయవద్దని తెలిపారు, డ్రైవర్ పక్కన కుడి ఎడమల ఎవరిని కూడా ప్యాసింజర్లను కూర్చోబెట్టుకోవద్దని, పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని సూచించారు. ఆటోలో సౌండ్ బాక్సులు పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. విధిగా యూనిఫామ్ ధరించి ఆటో నడపాలని తెలిపారు. నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ ఆటోకు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ వెంబడి ఉంచుకోవాలని సూచించారు. ఆటోలను పార్కు చేసేటప్పుడు పార్కింగ్ ప్రదేశాలలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయవద్దని సూచించారు. ఆటోల అడ్డా వద్ద, పార్కింగ్ ప్రదేశాలు మరియు ఆటోలో ఎక్కిన తర్వాత ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవరు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నిబంధన నిబంధనలు పాటించని వాహనదారులపై మోటార్ వాహనాల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.

# మెరిడియన్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

సిద్దిపేట ప్రజాజ్యోతి :




సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక మెరిడియన్ పాఠశాలలో ముందుగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు అందమైన రంగవల్లులతో ప్రాంగణాన్ని అలంకరించారు.అబ్బాయిలు పాఠశాల మైదానములో గాలి పటాలు ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోడిపందాలు,గంగిరెద్దుల సెట్టింగులతో పాఠశాల వాతావరణం మొత్తం గ్రామీణ శోభను సంతరించుకుంది.కుండల తయారీ విధానానికి సంభందించిన కుమ్మరి చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.హరిదాసుల వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.సంక్రాంతి పండుగకు సంబందించి నృత్యాలు చేసిఅలరించారు.పిల్లలు,ఉపాధ్యాయులు భోగి మంటలు ఏర్పాటు చేసి,కోలాటం ఆడారు.ఉత్తమ రంగవల్లులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పండుగ యొక్క విశిష్టతను పిల్లలకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయాలనే దృక్పథంతో పాఠశాలలో పండుగలు నిర్వహిస్తామని తెలిపారు । ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనాపూర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

-అందమైన రంగవల్లులతో ఆకట్టుకున్న మహిళలు

రాయపోల్ జనవరి 10 ప్రజా జ్యోతి:



మండలంలోని కోనాపూర్ గ్రామంలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళలు ఉత్సాహంగా పోటీలో పాల్గొని అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మైలుగారి పూజ, ద్వితీయ బహుమతి మైలుగారి కవిత నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి గిరిజ,పంచాయతీ కార్యదర్శి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ అందె రాజిరెడ్డి,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు శిరీష,మాజీ వార్డుసభ్యుడు పంచమి శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పంచమి రామస్వామి తదితరులున్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

సిద్ధిపేట ప్రజాజ్యోతి :

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. పాత బస్టాండ్ వద్ద మూడు గంటలకు పైగా కరీంనగర్ వెళ్లాల్సిన ప్రయాణికులు బస్సు కోసం ఎదురు చూస్తున్న ఒక బస్సు కూడా రాకపోవడంతో విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ దృష్టికి తీసుకురాగా ప్రజల హరికృష్ణ సూచన మేరకు అత్తుఇమామ్ ఆర్టీసీ డిపో కంట్రోలర్ దగ్గరికి వెళ్లి సమస్యను వివరించారు. వెంటనే స్పెషల్ బస్సులను వేయించాలని కోరడంతో వెంటనే కరీంనగర్ కు రెండు బస్సులను ఏర్పాటు చేశారు. బస్సులను ఏర్పాటు చేసేలా చొరవ తీసుకున్నందుకు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ పూజల హరికృష్ణ అత్తుఇమామ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రయాణికులు ఎక్కువగా తమ స్వగ్రామానికి వెళుతుంటారని ఎవరికీ ఇబ్బంది కలగకుండా బస్సులను




సకాలంలో ఉండేలా చూసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బైరి సాయి అనిల్ కుమార్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

సిద్దిపేట ప్రజాజ్యోతి :

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి నెలలో జరిగే సదస్సుకు సంబంధించిన సంబంధించిన బ్రోచర్ ను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డా.జి. సునీత డా జి. సునీత అధ్యాపకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాతీయ సెమినార్ కన్వీనర్ డా ఎం. శ్రద్దానందం మాట్లాడుతూ భారత దేశంలో అట్టడుగు వర్గాలకు సమానత్వం, సమగ్ర సమాజం (Equality and Inclusive Society for Marginalized Groups in India)అనే అంశంపై సదస్సు జరుగనున్నట్లు తెలిపారు. ఎస్ సి, ఎస్ టి, ఆదివాసీలు, సంచార జాతులు, మహిళలు, బాలలు, థర్డ్ జెండర్, వికలాంగుల, దివ్యంగులు, వృద్ధులు, వృద్యాప్య రక్షణ చట్టాలు, మొదలైన అంశాల పై రెండు రోజుల సదస్సు జరుగనుంది. అని తెలిపారు ఈ కార్యక్రమం లో పరీక్షల




నియంత్రణ అధికారి గోపాల్ సుదర్శనం, ఐ క్యూ క్యూ ఎ సి కొర్డినేటర్ డా సి హెచ్. మధుసూదన్, డా మదన్ మోహన్, డా జె ఉమామహేశ్వరీ,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

# ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

**-జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ**

**-ఏఎస్ఐ దేవయ్య**

రాయపోల్ జనవరి 10 (ప్రజా జ్యోతి:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారుట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి ఏఎస్ఐ దేవయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ దేవయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఆటోను అతివేగంతో నడపవద్దని భయభ్రాంతులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్కు చేయవద్దని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలను నడపాలని సూచించారు. వాహనాలు నడిపేప్పుడు చేసి తప్పిదం వల్ల జరిగే



ప్రమాదాలతో ప్రమాదం బారిన పడిన వ్యక్తుల కుటుంబాలు ఇబ్బందుల పాలు కావల్సి వస్తుందన్నారు. బైక్ నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు కానిస్టేబుల్ స్వామి విద్యార్థులు తదితరులు ఉన్నారు

# అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

నంగునూరు ప్రజాజ్యోతి :

అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామ శివారులో స్థానిక పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని రామచంద్రపురం కాలనీకి చెందిన మోతె సాయి తరుణ్ ట్రాలీ ఆటోలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు



## అంతకపేట పాఠశాలలో ముగ్గుల పోటీలు

**- పాఠశాలలో విద్యార్థుల రంగవల్లుల సందడి**



హుస్నాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):

ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాల అంతకపేటలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ ముగ్గుల పోటీల ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం, సమయాన్ని పాటించడం, ఏకాగ్రతతో ముగ్గును వేయడం, వారిలో కొత్త ఆలోచనలకు ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. ముగ్గుల పోటీ అనడంతోటే విద్యార్థిని లు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేసి ఆనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మధుసూదనాచారి,రమేష్, వినత, సౌందర్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య**





హుస్నాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామానికి చెందిన బొల్లి మల్లయ్య, దిండిగాల రాజయ్య కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల అంజయ్య, మాజీ ఎంపీటీసీ గొర్ల స్వప్న, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన సారయ్య, మండల యూత్ నాయకులు గొర్ల రమేష్, ఉల్లి అజయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




సిద్దిపేట ప్రజాజ్యోతి :

స్వయంగా ఉపాధ్యాయ అనుభవం కోసమే స్వపరిపాల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట పట్టణంలోని శ్రీవాణీ స్కూల్ డైరెక్టర్ సి.హెచ్. సత్యం అన్నారు .ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ పరిపాలన దినోత్సవంలో డిఈఓ గా మనీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ గా వరుణ్, కరస్పాండెంట్‌గా ప్రతీప్‌లు పాల్గొన్నారు.స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి . జి సునైనా ,బి. నిహారిక. రెండోవ బహుమతి వి. అక్షిత , బి. ప్రణవి గెలుపొందారు.వారికి పాఠశాల కరెస్పాండెంట్ సి.హెచ్ సత్యం బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తరగతిలో ఉపాధ్యాయులు పడే శ్రమను గురించి వారి అనుభావాన్ని పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు



నంగునూర్ ప్రజాజ్యోతి :

నర్మెట గ్రామంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ సందర్భంగా నర్మెట్ట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దేశి రెడ్డి పంచాయతీ కార్యదర్శి నరెడ్ల సురేష్ రెడ్డి లు ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మోతకాని కనకయ్య గంధ మల్ల యాదగిరి బంధారం రాజు లింగంపల్లి కుమార్ శంకర్ మహిళలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్:



కోడంగల్ మండలంలోని విద్యుత్తు మరమ్మతులు చేపడుతుండడంతో శనివారం ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ డి ఈ అర్జున్, ఏ ఈ ప్రవీణ్ లు తెలిపారు, మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రామగళ్ల నరేష్

సిద్దిపేట ప్రజాజ్యోతి : రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల చదువులకి ఆటంకం కలుగుతుందని.ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ అన్నారు శుక్రవారం రోజున పెండింగ్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్ల గురువారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు సంవత్సర కాలం పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోకుండా విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు విద్యార్థులు రావలసిన పెండింగ్




బకాయిలను విడుదల అయ్యేంతవరకు ఉద్యమిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బానోతు నవీన్. బరిగే భారత్.పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు





-వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ :

-హాజరైన పలువురు ప్రముఖులు :

కొడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల తో భారీ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వరకు విద్యార్థినీ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు . వ్యాసరచనలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . మొదటి బహుమతి సాయి శ్రీ నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ , రెండవ బహుమతి విష్ణుప్రియ కేజీ పాఠశాల, మూడవ బహుమతి గాయత్రి ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ వారికి మెమెంటో , మెడల్స్ అందజేశారు. వేడుకలో భాగంగా పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర తెలియజేస్తూ మీరందరూ వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని పెద్దల ఎడల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఎడల గౌరవము భక్తి భావంతో మెలగాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా మెలగాలని నేటి విద్యార్థులే రేపటి పౌరులని రేపటి పౌరులే దేశానికి వెన్నెముకని కుటుంబానికి, సొంత గ్రామానికి దేశమునకు తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడే నిజమైన వివేకానందుని వలె దేశభక్తులుగా మార్చారని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో హిందూ యువ వాహిని రాష్ట్ర నాయకుడు సూరారం రాకేష్, వికారాబాద్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యదర్శి హరీష్ రావు, కొడంగల్ ఏబీవీపీ కార్యదర్శి నిఖిల్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, మరియు లెక్చరర్లు , ఏబీవీపీ కార్యకర్తలు నరేష్ , రమేష్ , పవన్ కుమార్, పృధ్వి , శేఖర్, లోంటే లకన్, కృష్ణ, అంజి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మందు బాబులకు ఒక్కరోజు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 10 ప్రజా జ్యోతి:-




తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ ( ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్) ఉమా హారతి కేసును పరిశీలించిన అనంతరం మద్యం సేవించి వివాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు ఒక్కరోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు ఏఎస్ఐ పవన్ కుమార్, కానిస్టేబుల్ బలరాం లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా శంకరప్ప, యండి సంయుల్లా (చింటు ) అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై వెళ్లారని చెప్పారు. ఇట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరు పరచగా పై విధంగా తీర్పు వెల్లడించినట్లు చెప్పారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు 18 ఏళ్ల లోపు వయసున్న మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇద్దరు మందు బాబులకు ఒక్కరోజు జైలు శిక్ష, జరిమానా

-మరో 15 మందికి 2,500ల చొప్పున జరిమానా

-మైనర్లు, మందుబాబులే టార్గెట్

-పట్టణ సీఐ సంతోష్ కుమార్

తాండూరు జనవరి 10 ప్రజా జ్యోతి:-




వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఇద్దరూ మందుబాబులకు ఒకరోజు జైలు శిక్ష మరో 13 మందికి 1000 రూపాయల చొప్పున జరిమానా విధించిన న్యాయస్థానం. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా 18 ఏండ్లలోపు వయసు కల్గిన మైనర్లు నడిపే వాహనాలపై తాండూరు పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రోజు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 15 మందిపై కేసునమోదు చేసిన పోలీస్ లు జిల్లా అడిషనల్ కలెక్టర్( ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ) ఉమ హారతి, ఐఏఎస్ ముందు హాజరపరచగా కేసును పరిశీలించిన తదుపరి పై విదంగా తీర్పు వెల్లడించారాని సిఐ పేర్కొన్నారు.

# దేవదేవుని దర్శనంతో పులకించిన భక్తులు





కొడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్:

వికారాబాద్ జిల్లా లోని పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ లోని శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో వైభవంగా వైకుంఠ ద్వారా దర్శనం తో భక్తులు పులకించిపోయారు . వైకుంఠ ఏకాదశికి హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది విష్ణువును ప్రార్థించడానికి ఉత్తమ రోజులలో ఇది ఒకటి. వైకుంఠ ఏకాదశి ని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు ఎందుకంటే వివిధ దేవత మూర్తులు (3 కోట్లు) వైకుంఠ ద్వార దర్శనం కోసం ఎదురు చూస్తుంటారని ఆలయ అర్చకుడు తెలియజేస్తూ వైకుంఠం ఇది విష్ణువు యొక్క నివాసం. భగవంతుడు శేష నాగు అనే మూడు రెట్లు ఉన్న పాము మీద నిద్రిస్తాడని ప్రధాన తలుపులలో ఒకటి, అంటే సాధారణంగా ఏడాది పొడవునా మూసివేయబడిన వైకుంఠ ద్వారం రోజున మాత్రమే తెరవబడుతుందని ఈ రోజున భగవంతుని దర్శనం చేసుకోవడం వలన వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది అని నమ్మకం. ఆ రోజు వేంకటేశ్వర స్వామి వారి నీ దర్శించుకుంటే వైకుంఠం లో శ్రీ మహా విష్ణువు నీ దర్శనం చేసుకున్నటుటుగా భావిస్తారని తెలిపారు. శ్రీ మహావిష్ణు అవతారమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ప్రముఖులు కోడంగల్ కడ అధికారి వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ఎస్సై జీవి సత్యనారాయణ, తో పాటు పలువురు ప్రముఖులు , పుర ప్రముఖులు దర్శించుకున్నారు. వైకుంఠ ద్వారా దర్శనం అనంతరం లితిరుచ్చి ఉత్సవం, గీత పారాయణం, తిరుపావై ప్రవచనం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## వైకుంఠ ఏకాదశి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

– శ్రీవారి నామ స్మరణలతో మారి మోగిన ఆలయాలు

పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):



వైకుంఠ ఏకాదశి సందర్భంగా పరిగి పట్టణములోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటికిటలాడింది. శుక్రవారం వైకుంఠ ఏకాదశిన వైష్ణవ ఆలయాలు దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఇందులో భాగంగా వైష్ణవ ఆలయాలు శ్రీవారి నామ స్మరణతో మారి పోయాయి. పరిగి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరినట్లు తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం



బొంరాస్ పెట్ /దుద్యాల్ జనవరి 10 ప్రజా జ్యోతి:

బొంరాస్ పెట్ మరియు దూద్యల్ మండలాల రైతులను మండల వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి శుక్రవారం రోజు ఆయిల్ పామ్ తోటల పెంపకం నందు ఆసక్తి గల రైతులను నారాయణపేట జిల్లాలోని మరికల్ మరియు జిన్నారం గ్రామాలలోని 4 నుండి 5 సంవత్సరాల ఆయిల్ పామ్ తోటలను సందర్శించి, ఆయిల్ పామ్ తోటల పెంపకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం కల్పించే రాయితీలను వివరించారు. ఈ తోట సాగు ద్వారా వచ్చే రాబడి మరియు లాభాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి, తుంకిమెట్ల, నామ్‌దార్‌పూర్, బాపల్లి తాండ మరియు రేగడిమైల్వార్ గ్రామాల రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి పాల్గొన్నారు.

# దుద్యాల్ పోలీస్ సంఘర్షణ

-జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



దుద్యల్ జనవరి 10 ప్రజా జ్యోతి:

దూద్యాల్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీనారాయణరెడ్డి(ఐపీఎస్).అట్టి పోలీసు స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి స్థానిక ఎస్ఐ భరత్ రెడ్డి కి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మరియు సిబంది కి పలు అంశాలపై సూచనలు100 డయల్, విలేజ్ పెట్రోలింగ్ ఇవ్వడం జరిగింది.

# విద్యార్థుల భోజనంలో నాణ్యత పాటించాలి

**-మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ**



కొడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ :




మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ లు స్టోర్ రూమ్ లో ఉన్న వంట సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు, విద్యార్థులతో వారు మాట్లాడుతూ భోజనం ఎలావుందీ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె ఇతర సామగ్రి నాణ్యత కలిగ

# రేషన్ డీలర్ల పరీక్ష తేదీని వెల్లడిస్తాం

**-మండల తహసీల్దార్ విజయ్ కుమార్**

కొడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్:



కోడంగల్ నియోజకవర్గంలోని రేషన్ డీలర్లకు ఈనెల మూడో తేదీన జరగవలసిన పరీక్ష వాయిదా పడడంతో రేషన్ డీలర్ల ఖాళీలలో దరఖాస్తు చేసుకున్న వారికి పరీక్ష కోసం మరొక తేదీని వెల్లడించనునట్లు మండల తహసిల్దార్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

ప్రజా జ్యోతి/జనవరి 10/1/2025 శుక్రవారం

కృష్ణ మండల పరిధిలోని రైతు దినోత్సవం వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ ప్రైవేటు హై స్కూల్ లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారులు పాల్గొని ప్రసంగించారు, విద్యార్థులు ముత్యాల ద్వారా రైతుల పడుతున్న కష్టాన్ని కళ్ళకు పెట్టినట్లుగా వివిధ ప్రదర్శనాలు ఉపన్యాసాల ద్వారా వివరించారు, తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పార్టీ కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించారు, ఈ సందర్భంగా మండల అధికారులు నాయకులు మాట్లాడుతూ ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా తమ రక్తాన్ని చెమటగా మార్చి అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, దేశానికి వెన్నుముక అయిన రైతులకు సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. విద్యార్థినీవిద్యార్థులకు రైతుల పట్ల గౌరవం పెరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమలు నిర్వహించడం చాలా సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో మండల ఏవో సుదర్శన్ గౌడ్, ఎంఈఓ



నిజాముద్దీన్, ఎస్సై నవీన్, ఎంపీవో విజయలక్ష్మి, నాయకులు అంజనమ్మ పాటిల్, ఈశ్వర్ గౌడ్, నల్లె నర్సప్ప, నీలికంఠ్రావ్, మహదేవ్, మారెప్ప, వాకిటి భీమశంకర్, మ్యకల్ భీమ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

**-ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచే ఆలోచన మానుకోవాలి**

**-కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలి**

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు**

నాగర్ కర్నూల్ జనవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లను తక్షణమే అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో ఐదు హామీలను ఇవ్వడం జరిగింది ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని అన్నారు ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు అని వారు గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ సర్కార్ ని డిమాండ్ చేశారు .అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన చేస్తున్నది దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతుందనీ. మండిపడ్డారు పది సంవత్సరాల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ఉప సంహరించుకోవాలి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి10:

సిఎం తో పాటు సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు..లబ్దిదారుల జాబితా ల తయారీ పై కొనసాగుతున్న చర్చ.జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను



ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం.ఈ నాలుగు పథకాల అమలుపై రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభ ల నిర్వహణ, మున్సిపాలిటీ ల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని కలెక్టర్ల కు ఆదేశాలు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు అందజేత.....

**-స్వంత డబ్బులతో అందించిన బుర్ర మురళీ గౌడ్.**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 10:**

తాను పుట్టిన ఊరికి,చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం గ్రామానికి చెందిన దాత బుర్ర మురళీ గౌడ్ పిల్లుట్ల ఉన్నత పాఠశాల 6 నుండి 10వ తరగతి విద్యార్థులందరికి స్వంతంగా పాఠశాల టై,బెల్టులను అందజేశారు.ఈసందర్బంగా మురళి గౌడ్ మాట్లాడుతూ తన సంపాదనలో కొంత ప్రభుత్వ పాఠశాలకు,పేద విద్యార్థులకు ఖర్చు చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులకు చిన్నపాటి సహకారం అందించానని, భవిష్యత్ లో మరింతగా తోడ్పాటు అందజేస్తానని ఆయన అన్నారు.ఎచ్ఎం యాదగిరి మాట్లాడుతూ మురళీ గౌడ్ వయసు చిన్నవాడైన గాని పెద్ద మనసుతో పాఠశాల విద్యార్థులకు సహాయం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం దాత మురళీ గౌడ్ ను పాఠశాల తరుపున శాలువాలతో ఘనంగా



సన్మానించి,అభినందించారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ పిల్లి మధు,ఆలయకమిటీ చైర్మన్ రాఘవరెడ్డి,బెస్త కిష్టయ్య,పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి,బొమ్మిరాల శంకర్,మస్కురి కన్నయ్య,బాసంపల్లి నర్సిములు,కమ్మరి వినయ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంఘటితంతోనే ముదిరాజుల సమస్యల పరిష్కారం

**-ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య.**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 10:**

విబేధాలను పక్కనపెట్టి మనమంతా సంఘటితమైతేనే ముదిరాజుల సమస్యలన్ని పరిష్కారమవుతాయని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య,సలహాదారులు పోల్దాస్ వెంకటస్వామి అన్నారు.శుక్రవారం మండలంలోని గంగాయిపల్లిలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్న సందర్బంగా గ్రామంలో గ్రామకమిటీ అధ్యక్షులు దాసరి నాగరాజు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జెండావిష్కరణ నిర్వహించడం జరిగినది. ఈసందర్బంగా వెంకటస్వామి మాట్లాడుతూ జనాభాలో ముదిరాజులు సంఖ్యపరంగా ఎక్కువే గాని వెనకబాటులో మాత్రం అన్నిటిలో ముందేనని ఆయన అన్నారు.కులం జెండా కిందికి వచ్చే సరికి మనమంతా ఒక్కటేనని భావిస్తేనే బీసీ" డి " నుండి బీసీ "ఏ " లోకి మారతామని ఆయన సూచించారు.లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ముదిరాజులలో పార్టీలు వేరైనా గాని లక్ష్యం మాత్రం బీసీ "ఏ " నని ఆయన స్పష్టం చేశారు.చదువులో వెనకబడి ఉండడంతోనే ముదిరాజులు వెనకబడి ఉన్నారని,బీసీఏ లోకి మారితే మన సమస్యలన్ని పరిష్కారమవుతాయని అన్నారు. ముదిరాజ్ మహిళా సంఘం సభ్యురాలు సావిత్రి మాట్లాడుతూ వెనకబాటు తనం పోవాలంటే బీసీ "ఏ "సాధనకు



కలసికట్టుగా పోరాడుదామని సూచించారు.ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామకమిటీ ఉపాధ్యక్షులు సంజీవ,సురేష్,యాదగిరి,సత్యనారాయణ,రమాకాంత్,తలారి నర్సిములు,బొట్టు మల్లేశ,చిన్నదాసరి అశోక్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పది ప్రత్యేక తరగతులలో అలసత్వం వహించొద్దు

**-జిల్లా విద్యాధికారి రాధాకిషన్.**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 10 :**

త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలోని విద్యార్థులందరు ఉత్తమ ప్రతిభ కనబరచాలని,పది ప్రత్యేక తరగతుల నిర్వహణలో ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ హెచ్చరించారు.మండలంలోని పాంబండ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు.పాఠశాల పదో తరగతి విద్యార్థులతో గణితం,భౌతికశాస్త్రంలోని లెక్కలను బోర్డుపై చేయించి ప్రత్యేకంగా అభినందించారు.ఈసందర్బంగా డిఈఓ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులందరు10 జీపీఏ సాధించాలని,రాబోయే రెండు నెలల కాలంలో ప్రత్యేక తరగతుల పై మరింత శ్రద్ద చూపించి,విషయాలను పునఃచరణ చేసుకొని,కష్టపడి చదివి,ఫలితాలలో జిల్లా టాపర్లుగా నిలవాలని ఆయన సూచించారు.సబ్జెక్ట్ లలో ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే పాఠశాల ఉపాధ్యాయులతో వాటిని నివృత్తి చేసుకుని,విషయ సంగ్రహణపై మరింత ప్రయత్నిస్తే పదిలో తప్పకుండ ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆయన సూచించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో



కలిసి పాఠశాలలో నిర్వహించిన ముదస్తు సంక్రాతి సంబరాలలో ఆయన పాల్గొని విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి,సంప్రదాయాలను ప్రోత్సాహిస్తున్నరు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చనాయక్,ఎచ్ఎం మోహనరావు,ఉపాధ్యాయులు శ్రీసదన్ కుమార్,శ్రీధర్ రావు,వేణుగోపాల్ రెడ్డి, చెన్నానాయక్,జగదీశ్,శ్రీవాణి, పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ కి సన్మానం



**నాగర్ కర్నూల్ జనవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి లాయర్ నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం వారి స్వగృహం నందు మన కళాశాల తరఫున ప్రిన్సిపాల్ పరంగి రవి గారి ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృకి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరంగి రవి,అధ్యాపకులు డాక్టర్ ర్. వెంకటయ్య,బి.జాన్ బాబు,డాక్టర్, కే అశోక్ కుమార్,డాక్టర్ జి, లక్ష్మ గౌడ్, డాక్టర్ కృష్ణ గోపాల్, డాక్టర్ కె ఈశ్వర్ లాల్,మల్లయ్య, గోపాల్, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి నరసింహారావు, రికార్డు అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ హిందీ దినోత్సవం



**జడ్చర్ల : జనవరి 10 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ పాఠశాలలో ప్రపంచ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. హిందీ జాతీయ భాష తోపాటు ప్రపంచ భాషగా అభివృద్ధి చెందుతుందని ప్రతి విద్యార్థి హిందీపై పట్టు సాధించి జాతీయస్థాయి అనేక పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు తాహేర్ మరియు అంజలీదేవి హిందీ ఇతిహాసం హిందీ నేర్చుకోవడం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. హిందీ నేర్చుకోవడం వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. హిందీ ఉపాధ్యాయులు తాహేర్ అంజలీదేవి విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహినాపర్వీన్, కృష్ణయ్య, అమరేందర్, ఉమాదేవి, శశిధర్, అనసూయ, అబ్దుల్ బారి, కరుణాకర్, గోవర్ధన్, శ్రీనివాస్ శెట్టి, ఆంజనేయులు, మల్లికార్జునలింగం, కృష్ణ, రవికుమార్, మదన్ కుమార్, అశోక్, లావణ్య పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన

-కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు కొంగరి దయాకర్



రాయపోల్, జనవరి 10 ప్రజాజ్యోతి:

రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు కొంగరి దయాకర్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన పొట్టేళ్ల తేజ కు రూ 26,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఎంతో అండ అని దయాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం తిమ్మకపల్లి గ్రామ అధ్యక్షులు మాదాస్ ప్రభాకర్ యువజన నాయకులు ప్రశాంత్ కరుణాకర్ నాగార్జున బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ జనవరి 10(ప్రజా జ్యోతి )

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# డాక్టర్ గా మారిన అటెండర్

-శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మరి ఘోరం.

-సమయానికి రాకుండా,,,, సమయం కాకుండానే వెళ్లిపోతున్న సిబ్బంది.,,,,

-సిబ్బంది ఇష్టారాజ్యం,పట్టించుకోని జిల్లా వైద్యధికారులు.



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 10 :

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్యులను, సిబ్బంది నియమిస్తే,జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్న తీరుకు నిలువెత్తు నిదర్శనం శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రి.శుక్రవారం గాయలతో పాఠశాల విద్యార్థులు ఆసుపత్రికి రాగా సమయం కాకుండానే ఆసుపత్రి నుండి డ్యూటీ సిబ్బంది అంత వెళ్లిపోవడంతో అటెండర్ సతీష్ వైద్యుని అవతారమెత్తి అన్ని తానై కట్టు కట్టి పంపించాడు.సమయం మధ్యాహ్నం మూడు గంటలు కాకముందే ఆర్థోపెటిక్ డాక్టర్ పవన్ తో పాటు మిగతా సిబ్బంది కూడ విధుల నుండి ఇంటికెళ్లిపోవడం జరిగినది.ఆసుపత్రి విధులకు హాజరయ్యేటప్పుడు సమయానికి రారు,ఇంటికి పోయేటప్పుడు మాత్రం సిబ్బంది ఇష్టమే. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని రోగులు మండిపడుతున్నారు.

# మన్భూమ్,బాలకృష్ణ నుండి పరికి చెరువును కాపాడండీ

-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్




కుత్బుల్లాపూర్ జనవరి 10(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ మండల జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్లలో విస్తరించి ఉన్న పరికిచెరువు ను కాపాడాలని సిపిఐ నాయకులు హైడ్రా కమీషనర్ రంగనాథ్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం పరికి చెరువు 45 ఎకరాలుగా ఉందని కాని నేడు కనీసం 15 ఎకరాలు కూడా లేదని ఇప్పటికైనా హైడ్రా స్పందించి పరికి చెరువును పుడ్చి నిర్మాణాలు చేస్తున్న మన్భూమ్ కన్ స్ట్రక్షన్స్ నిర్మాణాలను ఆపివెయ్యాలని,అదే విధంగా రాజీవగృహ కల్ప,భూదేవి హిల్స్ పేరుతో చెరువును పూడ్చివేసి లక్షలకు అమ్ముకుంటున్న బాలకృష్ణ వల్ల కూడా చెరువు కబ్జాకు గురైందని ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకొంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణంను కాపాడుకోగల్గుతామని లేకపోతే కొద్ది నెలలో అక్కడ చెరువు ఆనవాళ్లు కూడా కనిపించకుండా మొత్తం అన్యక్రాంతం అవుతుందని అన్నారు. పరికి చెరువు లేకపోతే భవిష్యత్తులో స్థానిక ప్రజలు నీటితో ఇబ్బంది పడాల్సివస్తుందని కావున హైడ్రా కమీషనర్ స్పందించి వెంటనే పరికి చెరువును సర్వే చెయ్యించి హద్దులు గుర్తించి శాశ్వాత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,సిపిఐ నాయకులు మహేందర్,ప్రభాకర్,సోమన్న లు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న

-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జనవరి 10(ప్రజా జ్యోతి )


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాధ్ రెడ్డి, జాంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :

శ్రీ హరి హర దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, రామరాజు, ఆకుల రాము, బిజెపి నాయకుడు, కమిటీ సభ్యులు మూర్తి, వర్రె నాగరాజు, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్...**



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేటి నుండి 17 వరకు పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. కానీ కొన్ని పాఠశాల, కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి స్పెషల్ క్లాస్ లు నిర్వహిస్తున్నారు. ఆయా కళాశాలల, పాఠశాలల యాజమాన్యానికి విజ్ఞప్తి చేయునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి సంక్రాంతి సెలవులు పాటిస్తూ ఇటువంటి క్లాసులు గవర్నమెంట్ కు చెడ్డపేరు తేవద్దని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ గొల్ల జాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒకవేళ అదేవిధంగా మేము క్లాసులు నిర్వహిస్తామని అంటే ఆట్టి కళాశాల, పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అదేవిధంగా వ్యవహరిస్తాం అనే పాఠశాల, కళాశాల యాజమాన్యంపై యాక్షన్ తీసుకునేంతవరకు ఎన్ ఎస్ యు ఐ పోరాడతామని గుల్ల జాన్ తెలిపారు.

## పాపిరెడ్డి నగర్ శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...**



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, గంగాధర్ పంతులు సమక్షంలో శ్రీ బునీల సమేత వెంకటేశ్వర స్వామి వారి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలు అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరు దేవాలయములో పూజలలో పాల్గొనడం వల్ల ఏకాగ్రతను కోల్పోకుండా ఎంతో ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతనతో ఉంటారని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో యేసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి, ధర్మారావు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దశరథ, కర్ల తిరుపతిరెడ్డి, శ్యామల నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, హనుమంతు, భాస్కర్ గుప్త, మోహన్ రెడ్డి, కిరణ్, దుర్గా రెడ్డి, సాయి బాబా, రాజీ రెడ్డి, రవి, వెంకన్న, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలోకి పెద్దోళ్ల దయాకర్





**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల దయాకర్ బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి స్వర్గీయ పెద్దోళ్ల పరమయ్య కుమారుడు పెద్దోళ్ల దయాకర్ తన అనుచరులతో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి దయాకర్ కు పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీలో చేరిన దయాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... దేశం మొత్తం మోడీ పాలన చూసి దేశానికి ఆయన చేస్తున్న సేవను చూసి చాలామంది బిజెపి పార్టీలో చేరుతున్నరని అన్నారు. దయాకర్ చురుకైన నేత అని గ్రామంలో ప%ా



## ఘనంగా పల్లవి స్కూల్ మూడవ వార్షికోత్సవ వేడుకలు

**-చూపర్లను ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు...**



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లిలోని పల్లవి స్కూల్ లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిజియోథెరపిస్ట్ గంప నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఉందని అన్నారు. స్కూల్లో కేవలం పాఠాలు మాత్రమే ఉపాధ్యాయులు చెప్తారని భవిష్యత్తు లో ఎలా ఎదగాలనేది తల్లిదండ్రులే నేర్పించాలని సూచించారు. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడు తల్లిదండ్రులు వారి పట్ల ఎలా వ్యవహరిస్తారో పెద్దయ్యాక తల్లిదండ్రుల పట్ల కూడా పిల్లలు అలానే వ్యవహరిస్తారని గుర్తు చేశారు. విద్యార్థుల్లో చదువు తోపాటు మేధో శక్తిని పెంచే కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పిల్లలందరూ.

## నిజాలను నిర్భయంగా వ్రాయడంలో ముందు వరుసలో ప్రజా జ్యోతి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 10( ప్రజా జ్యోతి)**

పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వ్రాస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత పత్రికలకే దక్కుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను,ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు వెంకట్ రెడ్డి,లింగారెడ్డి,నెహ్రూ,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు లోక రక్షకుడు..

**-చేగూర్ పునీత శారీ వారి చర్చి 77వ వార్షికోత్సవంలో ప్రత్యేక ప్రార్థనలు**

**-షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నందిగామ, జనవరి 10 (ప్రజాజ్యోతి)బీ**

ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని ఆయన బోధనలు ప్రపంచానికి ఆదర్శమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలోని చేగురు గ్రామంలోని రెడ్డి కాలనీలో చర్చి వార్షికోత్సవంలో క్రైస్తవ బోధకుల తో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ, మల్లారెడ్డి, రాజు రెడ్డి, మర్రి రెడ్డి, సతీష్, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రజా జ్యోతి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారాదిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రిక అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందన్నారు. 2025 సంవత్సరంలో కూడా నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు సాగాలని ప్రజా జ్యోతి దినపత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, ఫరూఖ్, తాజా, పోచయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# చేసే ప్రతి పని విజయం సాధించాలి



**-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**-వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వాదశమి చేసుకున్న మాజీ ఎమ్మెల్యే**

**-ప్రత్యేక పూజలతో పాటు పండితుల ఆశీర్వచనాలు**

**-స్వామివారిని దర్శించుకున్న నందిగామ సిఐ ప్రసాద్ దంపతులు**



**నందిగామ, జనవరి 10(ప్రజాజ్యోతి):**

కలియుగంలో పిలిస్తే పలికే దైవంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా ఆ శ్రీమన్నారయణుడ్ని భావిస్తారని వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయనను దర్శించుకున్న ప్రతి భక్తుడికి ప్రతి పనిలో విజయం వరించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అగనూరు బస్వం, నందిగామ సిఐ ప్రసాద్ దంపతులు, అదేవిధంగా పలువురు ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనంతో పాటు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులు బక్కని నరసింహులు వారికి వేద పండితులచే ఆశీర్వచనాలు ఇప్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణుడు ఆశీస్సులు మీపై ఎల్లప్పుడు ఉండాలని.. వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి వేళ.. మూడు కోట్ల దేవతల అనుగ్రహంలో మీరు చేసే ప్రతి పని కూడా విజయం సాధించాలని, ఆదేవుడి అనుగ్రహంలో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటూ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు అని ప్రతాప్ రెడ్డి మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తోపాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు, జర్నలిస్టులు కేపీ భాస్కర్ రాఘవేందర్ గౌడ్, యువ నాయకుడు మురళీమోహన్ అప్పి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లు

**- తహసిల్దార్ అయ్యప్ప**

**- నోటిసు బోర్డుల్లో లబ్ధిదారుల జాబితాలు వెల్లడి**

**- నాలుగు గ్రామల్లో మొత్తం 3,745 ప్లాట్ల కేటాయింపు**

**-తహసిల్దార్, ఆర్డీఓ ఆఫీసుల్లో అభ్యంతరాలకు దరఖాస్తుల స్వీకరణ**




**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

గ్రీన్ ఫార్మా సిటీ ఏర్పాటు ప్రక్రియలో బాగంగా భూములు కోల్పోయిన రైతులకు మంజూరైన ఫ్లాట్ల జాబితా వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వెల్లడించినట్లు తహసిల్దార్ అయ్యప్ప శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని తాడిపర్తి, మేడిపల్లి, నానక్ నగర్, కురుమిద్ద నాలుగు గ్రామాల రైతులకు నష్టపరిహారం క్రింద ప్రతి రైతుకు ఒక ఫ్లాట్ ఇచ్చేందుకు జాబితాలను రూపొందించామని ఇందుకు సంబంధించిన జాబితాల వివరాలను గ్రామ పంచాయితీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ ల యందు ప్రకటించినట్లు పేర్కొన్నారు. మేడిపల్లిలో 160, కురుమిద్దలో 1,240, నానక్ నగర్ 359, తాడిపర్తి 545 ప్లాట్లు మంజూరయ్యాయని మొత్తం 3,745 ప్లాట్లు జాబితాలలో ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్లాట్ల కేటాయింపుపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలున్నా సంబంధిత మండల కార్యాలయంలో లేదా ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల సమర్పణ అనంతరం వాటిని పరిశీలించి అనంతరం త్వరలోనే లబ్ధిదారులకు ప్లాట్లు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ తో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కోర్టు బార్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యా నందం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు అంతా కలిసి ఆవిష్కరించారు. న్యాయవాదులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీశైలం విఠల్, హరీశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, శ్రీను, రోజా రెడ్డి, రామచందర్ గౌడ్ ప్రవీణ, పూజ, రవీందర్, కుమార్, వంశీకృష్ణ, మల్లేష్ యాదవ్, ప్రకాష్, అశోక్, భూపాల్, కుమార్ శివరాజ్ గౌడ్, మహేష్ ప్రశాంత్, శ్రీధర్, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.



# ప్రజోపయోగ పనులకై నిరంతర సహకారం

**-మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

**-సొంత ఖర్చులతో ట్యాంకు లీకేజీల పునరుద్ధరణ**

**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

లీకేజీలతో శిధిలమై నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకును పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మాల్ గ్రామపంచాయతీలోని ఒకటో వార్డులో గత కొన్ని ఏళ్లుగా మంచినీటి ట్యాంకు లీకేజీలతో నిరుపయోగంగా ఉండడంతో విషయాన్ని వార్డులోని కొందరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ దృష్టికి తీసుకొచ్చారు. వార్డు ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడొద్దన్న సంకల్పంతో ఎలాగైనా ట్యాంకుకు మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచనతో శ్రీనివాస్ వెంటనే స్పందించారు. తన సొంత ఖర్చులు రూ. 5 వేలు వెచ్చించి వాటర్ ట్యాంక్ లీకేజీలకై మరమ్మతులు చేపట్టి



పునరుద్ధరింపజేసి ట్యాంకుకు రంగులు వేయించారు. గ్రామాభివృద్ధిలో ప్రజోపయోగ పనులకై నిరంతరం తన సహకారం ఉంటుందని శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్**

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా వ్యాస రచన పోటీలు**

**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):**



యువత వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని శంషాబాద్ ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల పట్టణంలో వివిధ పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నగర అధ్యక్షులు శ్రీశైలం శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... ఏబీవీపీ అంటే కేవలం ఉద్యమాలు మాత్రమే కాదని యువతకు స్ఫూర్తినిచ్చె మహనీయులు వివేకానంధుని స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో ముందుకు నడిపిస్తుందన్నారు. దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందన్నారు. యువత నేడు డ్రగ్స్ గంజాయి మాదిగ ద్రవ్యాలకు



బానిసలు అవుతున్నారని అన్నారు. విశ్వవిద్యాలయాలను నుంచి మొదలు ప్రాథమిక పాఠశాలల వరకు డ్రగ్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని చివరికి చిన్న పిల్లలు తినే చాక్లెట్లలో ఐస్ క్రీమ్ లో కూడా డ్రగ్స్ తో పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతా అన్న ప్రభుత్వానికి అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. కానీ ఏబీవీపీ డ్రగ్స్ ఫ్రీ క్యాంపస్ డ్రగ్స్ ఫ్రీజ్ సొసైటీ కోసం ఖేల్ కుంబ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చి యువత విద్యార్థులను శారీరకంగా మానేసియంగా దృఢత్వానికి స్పోర్ట్స్ ఆక్టివిటీస్ ను ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్, నితీష్ శ్రీకాంత్ అరవింద్ కిషోర్ అనిల్ విజయ్ మల్లేష్ శ్రీకాంత్ హరీష్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు

**- ఆల్మైటి ఫౌండేషన్ అధ్యక్షులు అంగోత్ వెంకటేష్**

**- ఫౌండేషన్ సహకారంతో క్రికెట్ కిట్ల పంపిణీ**

**- కిట్లను అందజేసిన ఉప సర్పంచ్ విజయ్ నాయక్**

**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):**



గ్రామీణ క్రీడాకారులు చదువులతోపాటు క్రీడారంగంలో మరింత ఉజ్వలంగా రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు, ఆల్మైటి ఫౌండేషన్ అధ్యక్షులు అంగోత్ వెంకటేష్ అన్నారు. తక్కళ్లపల్లి తండాలో సంక్రాంతి క్రీడల నేపథ్యంలో వెంకటేష్ సహకారంతో అండర్ -19 యువతకు క్రికెట్ కిట్లను సమకూర్చారు. సమకూర్చిన కిట్లను ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ జరుప్ల విజయ్ నాయక్ యువ క్రీడాకారులకు అందజేశారు. అనంతరం వెంకటేష్, విజయ్ నాయక్ మాట్లాడారు. క్రీడల వల్ల యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఇందుకు అనుగుణంగా యువ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ సహకారంతో క్రీడాకారులు క్రీడల్లో మెరుగైన రీతిలో రాణించాలని తద్వారా ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. యువత వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమావత్ సుధాకర్, నరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ లు ఆవిష్కరణ



**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యాచారం జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ చేతుల మీదుగా విడుదల చేసారు. అనంతరం మండల అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై టీఎస్ యుటిఎఫ్ అనునిత్యం పనిచేయడంలో ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏదుల్ల ధనరాజ్, జిల్లా కార్యదర్శి పెరిక మల్లేష్, వనం భాస్కర్, మండల కోశాధికారి సంజయ్ మండల ఎష్టబ్ల్యూఎఫ్ కన్వీనర్ యాదయ్య, జిల్లా కౌన్సిలర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీకాంత్ కు మదర్ ఫౌండేషన్ ద్వారా విద్యా శ్రీ అవార్డు ప్రధాన.

**కల్హే ర్. 10. జనవరి. ట ప్రజా జ్యోతి.**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ శ్రీకాంత కు విద్యా శ్రీ అవార్డు ను మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో విద్యా శ్రీ అవార్డు అందించారు. డాక్టర్ శ్రీకాంత్ ఉస్మానియా ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. న్యూరో సర్జన్ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీకాంత్ వైద్య సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. మదర్ ఫౌండేషన్ నిర్వాహకులు రాష్ట్రంలో చాలా మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ నుంచి ఒక మంచి నైపుణ్యవంతమైన డాక్టర్ను సత్కరించడం అవార్డుతో శుభ పరిణామమని కొనియాడారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి



**యాచారం, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్చార్జి సిద్దాపురం శ్రీకాంత్, మండల అధ్యక్షులు మూలి మహేష్ అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో వెయ్యి గొంతులు - లక్ష డప్పులు మహా ప్రదర్శన సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. పాల్గొన్న వారు మాట్లాడుతూ మహా ప్రదర్శనకై తమ కళారూపాలను ప్రదర్శించడానికి ప్రతి ఇంటి నుంచి మాదిగ సోదరులంతా సైనికులై తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంది సతీశ్, జుట్టు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం అనర్ధదాయకం..

**...మద్యం తాగి వాహనం నడపవద్దు**

**- రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం**

**-డియస్పి శ్రీనివాస్**



**పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని పరిగి డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రతా ఉత్సవాలను పురస్కరించుకొని పరిగి పట్టణములో జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం గ్లోబల్ జూనియర్ కాలేజి నుండి మున్సిఫ్ కోర్టు వరకు విద్యార్థులతో ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్ధదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు వాహనాలను లైసెన్స్ లేకుండా నడ పరాదని కి, మైనర్లు వాహనాలు నడిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ సంతోష్ కుమార్, గ్లోబల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ముజిబుర్ రెహ్మాన్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామిని దర్శించుకున్న పట్నం మహేందర్ రెడ్డి



**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి):**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. తెలంగాణ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ముక్కోటి దేవతల దీవేనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





**- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**

**- భక్తులతో కిటకిటలడిన వెంకటేశ్వర స్వామి దేవాలయం**

**చేవెళ్ల జనవరి 10 (ప్రజా జ్యోతి):**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శాసనసభ్యులు కాలే యాదయ్య దర్శించుకున్నారు. అనంతరం వెంకన్న స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముక్కోటి దేవతల సాక్షిగా ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో స్వామివారి కృప కటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని విగ్రహాలను పూలతో అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక్య పూజలు నిర్వహించి కోరికలు కోరుకున్నారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడి సందడి వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు, భక్తులు పూజలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ టర్మ్ ప్లాన్ ప్రవేశపెట్టిన రెన్యూబై

RenewBuy.com
Smart Tech, Right Advice

**-ప్రథమ దశలో ఎల్ఐసి, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, డిజిట్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యం**

**ఘట్కేసర్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :**

ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్ అయిన రెన్యూబై, దాని ఆర్బి యాజమాన్య శ్రేణి కింద రెన్యూబై స్మార్ట్ టర్మ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. సంక్లిష్టత, భరించగలిగే సామర్థ్యం, కవరేజ్ వ్యవధి వంటి సాధారణ సమస్యలను పరిష్కరించడం ద్వారా భారతీయ వినియోగదారులకు టర్మ్ ఇన్సూరెన్స్‌ను సరళీకృతం చేయడం ఈ ప్రణాళిక లక్ష్యం అని కంపెనీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్మార్ట్ టర్మ్ ప్లాన్ పని చేసే నిపుణులు, చిన్న వ్యాపార యజమానుల కోసం ప్రత్యేకంగా రూపొందించ బడిందని, ఆదర్శ కవరేజీని అర్థం చేసుకోవడం, దీర్ఘకాలిక ప్రీమియంలను నిర్వహించడం వంటి సమస్యలను పరిష్కరిస్తుందని, మొదటి దశలో ముఖ్యంగా తక్కువ సేవలందిస్తున్న టైర్ 2-3 నగరాల్లో విస్తృత వినియోగదారుల స్థావరాన్ని చేరుకోవడానికి రెన్యూబై ఎల్ఐసి, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, డిజిట్ లైఫ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుందని, ఈ పథకం 10 సం..ల చెల్లింపు వంటి ఎంపికలను అందిస్తుందని, దీని వలన పాలసీదారులు 80 సంవత్సరాలు



లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న రూ.1 కోటి వరకు కవరేజ్ కోసం ప్రీమియంలు చెల్లించవచ్చని, సంక్లిష్టతను తగ్గించడానికి, అభివృద్ధి చెందుతున్న బీమా అవసరాలను తీర్చడానికి మేము స్మార్ట్ టర్మ్ ప్లాన్‌ను రూపొందించాము, ప్రముఖ బీమా సంస్థలతో మా భాగస్వామ్యాలు సరసమైన, సౌకర్యవంతమైన టర్మ్ ప్లాన్‌లకు విస్తృత ప్రాప్యతను నిర్ధారిస్తాయి అని రెన్యూబై సహ వ్యవస్థాపకుడు ఇంద్రనీల్ ఛటర్జీ అన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-పరిగి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి

**పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

స్వామి వివేకానంద 162 వ జయంతి ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-పరిగి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి లో యువజన ఉత్సవాలు జరుపుకున్నారు. 500 మంది విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి నగర కార్యదర్శి ఎన్. గణేష్ నాయక్ మాట్లాడుతూ స్వామి వివేకనంద 162 వ జయంతి యువత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద అడుగుజాడలలో నడుచుకోవాలని, వివేకానందుని స్ఫూర్తిని తీసుకోవాలని, యువత మంచి వైపే ఉండాలని చెడును మానేయాలని మంచినే గ్రహించాలని, యువత మీ చేతుల్లోనే ఈ దేశం ఉంది, డ్రగ్స్ వంటివి డ్రింక్స్ లకు దూరం వుండాలని కోరారు. అదేవిధంగా స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడిచి అత్యంత స్థాయిలో ఎదగాలని, ఈ దేశం కోసం ఎన్నో మహానీయులు ప్రాణ త్యాగాలు చేశారని, వాళ్లని కూడా ఆదర్శంగా తీసుకుని మనం ముందుకు సాగాలని కోరారు. దేశాన్ని యువత ముందుకు తిసుకేళ్ళాలని, దేశాన్ని కాపాడుకోవాలని మంచిగా చదివి మీ అమ్మ నాన్నలను పేరును నిలబెట్టాలని, అఖిల



భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తుందని అన్నారు. అదేవిధంగా స్వామి వివేకానంద 162 వ జయంతి ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఈ సందర్భంగా అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, హాస్టల్ కన్వీనర్ ధనరాజ్, మహిళ కన్వీనర్ గాయత్రి, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ భీమ్ రెడ్డి, ఎస్ఎఫ్ఎస్ మహేష్, సాయి గణేష్, నందు, సాయి విశ్వనాథ్, అరుణ్, హరికృష్ణ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతలు పాల్గొన్నారు.

# ఘనంగా ఘట్కేసర్ మునిసిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు





ఘట్కేసర్, జనవరి 10 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ జడ్పీటిసి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత ఐదు సంవత్సరాల నుండి తన వంతు కృషిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చానన్నారు. తనకు సహకరించిన పాలక వర్గానికి, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎదులాబాద్, మార్పల్లిగూడా, అవుషాపూర్, అంకుశపూర్, ఘనపూర్ గ్రామాల నాయకులు, మున్సిపాలిటీ మేనేజ్మెంట్, పారిశుద్ధ కార్మికులు, మైనార్టీ నాయకులు, క్రైస్తవ సోదరులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గల సభ్యులు, అభిమానులు, మిత్రబృందం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి చైర్మన్ పావనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# సంక్రాంతి పండుగ పేరుతో ఆర్టీసీ అధిక చార్జీలు వసూళ్లు







-జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్లో ఆందోళన దిగిన ప్రయాణికులు ఏబీవీపీ కార్యకర్తలు

జడ్చర్ల : జనవరి 10 (ప్రజా జ్యోతి)

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆర్టీసీ చార్జీలు అమాంతంగా పెంచడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ప్రయాణికులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం ఇష్టారీతిగా ఆర్టీసీ చార్జీలు పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బస్టాండ్ లోనే ఆందోళన చేపట్టడంతో చివరికి పోలీసుల రంగప్రవేశంతో ఆందోళన సర్దు మనిగింది. .సంక్రాంతి నేపథ్యంలో ప్రభుత్వం అమాంతంగా ఆర్టీసీ చార్జీలు పెంచిందని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల బస్టాండ్ లో అటు ప్రయాణికులు ఇటు ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు. జడ్చర్ల నుండి హైదరాబాద్ కు వెళ్ళినప్పుడు ఒక చార్జి ఉంటే హైదరాబాద్ నుండి మళ్ళీ జడ్చర్లకు తిరిగి వచ్చేసరికి రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారని పండగ వేళ సామాన్యుడు ఆర్టిసి బస్సు ఎక్కాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జడ్చర్లకు చెందిన ఓ విద్యార్థి జడ్చర్ల టు హైదరాబాద్ హైదరాబాద్ టు జడ్చర్లకు రావడంతో చార్జీల లో వ్యత్యాసం పెరిగిందని దీంతో ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా చార్జీలు పెంచిందని బస్టాండ్ లోని బస్సుల ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు బస్టాండులోకి చేరుకొని చివరికి కష్టతర పరిస్థితులలో ఆందోళనను విరమింప చేశారు.

# అందరికీ సకల శుభాలు జరగాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల దర్శనం





నందిగామ, జనవరి 10(ప్రజాజ్యోతి):

ఉత్తర ద్వార దర్శనంతో స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కారణంగా సకల శుభాలు కలుగుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్ర చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులు బక్కని నర్సింహులు ఎమ్మెల్యేతో కలిసి వైకుంఠ ద్వార దర్శనం పూజలను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూఇంట్లో బ్రహ్మీ ముహూర్తంలో శ్రీ లక్ష్మీ నారాయణులను యథాశక్తితో పూజించాలనీ అలాగే విష్ణు సహస్రనామ పారాయణం చేయాలి. ఇక ఆలయాలలో శ్రీ విష్ణువునకు తులసి మాలలను భక్తిశ్రద్ధలతో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున సూర్య భగవానుడు ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటారని అన్నారు. ఈ రోజున మనం ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుందని అన్నారు. ఆ శ్రీమన్నారాయణ మూర్తి అనుగ్రహంతో పాటు భవ బంధనాలన్నీ కూడా తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తారని అన్నారు. కాబట్టి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి అన్నారు ఆ స్వామివారి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిల కె చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరి బస్వం అప్ప, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, రాయికల్ శ్రీనివాస్, మాధవులు, అంజి యాదవ్, బచ్చలి నరేష్, మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, నందిగామ శేఖర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.